# కరీంనగర్ వార్త

శుక్రవారం 05, ఆగస్టు 2022 | 16 పేజీలు


## మహాలక్ష్మీ నమోస్తుతే



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** శ్రావణ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలు కాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈ వ్రతాన్ని చేసుకోవచ్చు. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవారం వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

2లో...


# గరిటెడైనను చాలు
# ఖరము పాలు



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** గంగిగోవు పాలు గరిటెడైనను చాలు... కడివెడైననేమి ఖరము పాలు అనే నానుడి మనం చిన్నప్పటినుంచీ వింటున్నాం. ఖరము అంటే గాడిదనే విషయం తెలిసిందే. ఆవుపాలు శ్రేష్ఠమని, గాడిదపాలు పనికిరానివనే పోలికతో మన పూర్వీకులు ఆ సూక్తిని వాడుకలోకి తెచ్చారు. కానీ రోజులు మారాయి. ఆవుపాలు అలానే శ్రేష్ఠమైన "తల్లిపాల" తో పాటు.., ఇప్పుడు "ఖరము పాలు" కూడా బంగారంతో సమాన మైనాయి. పదేళ్ళ లోపు వయసున్న బాలల్లో వచ్చే అనేక వ్యాధుల నివారణకు అంటే ప్రధానంగా ఆస్తమాకి దీన్ని మందుగా వాడటం మనలో చాలామందికి తెలుసు. గ్రామాల్లో గాడిదలను కాసేవారు ఇంటికి వచ్చి పాలుపిండి మరీ ఇచ్చి వెళ్ళడం కూడా నాలుగుపదుల వయసు పైబడిన వారికి పరిచయమైనదే.

- గాడిద పాలల్లో ఔషధీయగుణాలు
- లీటర్ ధర రూ.7000లు
- తల్లిపాలతో సమానమైన పోషకాలు
- రాజానగరంలో డైరీ ఫాం మాదిరి డాంకీ ఫాం

2 లో..



## శుద్ధజలం
# ఉత్తమాటే

8 లో..

- గుక్కెడు మంచినీళ్లు గరళం
- మినరల్ పేరుతో మాయ
- విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** అసలే వర్షాకాలం.. కలుషిత జలం.. ఆపై సీజనల్ వ్యాధుల బెడద.. మినరల్ వాటర్ పేరుతో శుద్దిలేని నీటిని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. శుద్ధజలమంటూ అపరిశుభ్రమైన నీళ్లలో కెమికల్స్ కలిపి జనాల గొంతులో విషం పోస్తున్నారు. శుద్ధి చేసిన త్రాగు నీరు పేరుతో విచ్చలవిడిగా వాటర్‌ప్లాంట్లు నిర్వహిస్తూ నిర్వాహకులు జిల్లాలో అక్రమ దందా కొనసాగిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం, అధికార యంత్రాంగం కాచి చల్లార్చిన నీటినే తాగాలంటూ త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ద చూపుతున్నా.. మినరల్ వాటర్ ప్లాంట్లలో అపరిశుభ్రతను లెక్క చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో
# వజ్రోత్సవాలు నిర్వహించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 04, ప్రభాత వార్త:** దేశభక్తి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ప్రజలందరు స్వతంత్ర బారత వజ్రోత్స వాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారుల ను ఆదేశించారు.

16వ పేజీలో...

## ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్
# నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**మంత్రి గంగుల కమలాకర్**

8వ పేజీలో..



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** దసరా పండుగ లోపు ఆర్అండ్‌బి అతిధి గృహ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

# గరిటెడైనను చాలు ఖరము పాలు

మొదటి పేజీ తరువాయి

ఆ తరవాతి కాలంలో పుట్టిన దగ్గర్నుంచీ పిల్లలకు వివిధ వ్యాక్సిన్‌లు ఇవ్వడం మొదలయ్యాక.., ఈ మూడునాల్గు దశాబ్దాల కాలంలో గాడిదపాల ప్రశస్త్యం కనుమరుగైంది. కాగా ఇన్నాళ్ళకు మళ్ళీ దీని విలువని ప్రజలంతా గుర్తిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజానగరం మండలం తోకాలమల్లంపల్లి గ్రామంలో (తూర్పుగోదావరి జిల్లా) ఓ యువ దంపతులు ఆవులు, గేదెల తరహాలో ఏకంగా "అక్షయ డాంకీఫాం" పేరుతో గాడిదల పెంపకం మొదలెట్టారు. వినడానికి ఇది ఆశ్చర్యంగా ఆసక్తికరంగా కూడా ఉంటుంది. అదే ఆసక్తితో ప్రభాతవార్త అసలిదేమిటనే దానిపై పరిశీలిస్తే చాలా విలువైన విషయాలు తెలిశాయి.

**తల్లిపాలతో సమానంగా ఔషధీయ గుణాలు :** ఈ ఫాంలో మూడురకాల మేలైన గాడిదల జాతిని పెంచుతూ వాటి పాలతో కోట్లల్లో వ్యాపారం చేస్తున్నారు. ఇథియోపియన్ బ్రీడ్ ఇందులో ప్రధానమైంది. చూడ్డానికి గుర్రంలా కనిపిస్తుంది. గరిష్ఠంగా రోజుకి ఒకటిన్నర లీటర్ల పాలను ఇస్తుంది. మరోటి భారతీయ సంతతికి చెందిన "కలారి". ఇది 800 ఎంఎల్ ని మూడోది "కాట్వాడి"రకం. ఇది కేవలం రోజుకి 400 మిల్లీలీటర్ల పాలను అందిస్తుంది. రాజానగరం ఫాంలో ఈమూడు జాతులను పెంచుతూ పాల దిగుబడులు సాధిస్తున్నారు. ప్రతీ 100 ఎంఎల్ పాలల్లో 49 క్యాలరీలు, 2 గ్రాముల ప్రొటీన్ (తల్లిపాలలో కేవలం 1 గ్రాము మాత్రమే ఉంటుంది), 6 గ్రాముల కార్బ్సు, 2గ్రాముల కొవ్వుపదార్ధం, 7శాతం కాల్షియం (తల్లిపాలలో 3శాతం మాత్రమే), రిబోఫ్లోవిన్ 2శాతం, విటమిన్ "సి" "డి" కెసిన్‌ప్రొటీన్, మెగ్నీషియం, వంటి పోషకాలు గాడిద పాలల్లో ఇతోధికంగా ఉన్నట్లు శాస్త్రీయంగా ధృవీకరించినందున, వీటి వినియోగం విపరీతంగా పెరుగుతున్నది. ఈపాల వినియోగంమూలంగా వ్యాధినిరోధక శక్తి బాగా అభివృద్ధి చెందుతుంది. ఎలర్జీలు, జీర్ణాశయ వ్యాధులు తగ్గిపోతాయి. నైట్రిక్‌ఆక్సైడ్‌తో గ్లూకోమెటబాలిజం, ఇన్సులిన్ అభివృద్ధి చెంది "టైప్-2" మధుమేహవ్యాధులు కూడా అదుపులో ఉంటాయని కూడా పలు అంతర్జాల జర్నల్స్ చెబుతున్నాయి. ఆర్థరైటిస్ అంటే కీళ్లవ్యాధులకు కూడా ఇది దివ్యౌషధమట. అంతేకాకుండా ఈ పాలలో చర్మసౌందర్యాన్ని రెట్టింపుచేసే గుణాలున్నందున..,సబ్బులు, ప్రత్యేక క్రీంలు తయారు చేస్తున్నారు. చారిత్రాత్మక "క్లియోపాట్రా" తన సౌందర్యాన్ని రక్షించుకునేందుకు గాడిదపాలతోనే రోజూ స్నానం చేసేదని ఈ జర్నల్స్‌లో పేర్కొనడం విశేషం. అందువల్ల ఈ కాస్మొటిక్ ఉత్పత్తులకు అంతులేని గిరాకీ ఉన్నది. పాలేకాదు గాడిద మూత్రం కూడా విలువైనదేనట. ఇది అనేక చర్మసంబంధ వ్యాధుల నియంత్రణకు మందులుగా వాడుతున్నారు. ఇంత విలువైన సంపదని ఇప్పుడు ప్రత్యేక గాడిద ఫాం పెట్టిమరీ ప్రజలకు అందుబాటులోకి తేవడం నిజంగా వినూత్న ప్రయత్నమే. ఈ రాజానగరం ఫాంలో నిత్యం గాడిదలనుంచి తీసేపాలను కర్నాటక, కేరళ, అలానే ఆంధ్రాలోని పలు నగరాలతో పాటుగా తెలంగాణాకు చెందిన వారు కూడా తెచ్చుకుని వాడుకోవడం మొదలైంది. గాడిదలనుంచి వచ్చే పాలు చాలా తక్కువగా ఉంటాయికాబట్టి, అందునా విపరీతమైన డిమాండ్ ఉండటంతో లీటర్ పాల ధర రూ.7000లు దాటిపోతున్నది. ఛిల్లింగ్ ప్యాకింగ్, పౌడర్ ఫాంలో కూడా మార్కెట్‌లో సరఫరా చేస్తున్నారు. పాలు తీసిన తరువాత 3 గంటల నుంచి 3 రోజుల దాకా మాత్రమే వీటిని కాపాడుకునే వీలున్నది. ఆ తరువాత వాటిలోని శక్తి నశించిపోతుందని, కాబట్టి సకాలంలోనే వినియోగదారులకు సరఫరా చేయడంతో శ్రమిస్తున్నామని, ఇందులో ఉన్న రవాణా సమస్యల దృష్ట్యా తాము దేశంలోని పలు మహానగరాలకు అత్యంత సమీపంలోనే మరిన్ని గాడిదల ఫాం లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వారు చెబుతున్నారు. "గంగిగోవుపాలతో పాటు ఖరము పాలూ గరిటెడైన చాలు" అని పాత కొటేషన్‌ని ఇప్పుడు మార్చుకుని తీరాల్సిందే.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి: జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో 23 లక్షలతో 300 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మగి జిల్లా కెడిసిసి చైర్మెన్‌గా గెలిచి తెస్కాబ్ చైర్మెన్‌గా కొండూరు రవీంధర్ రావు ఎన్నిక కావడం గర్వకారణమని,వారి సహకారం నా బార్డు సహకారంతో గోదాముల నిర్మాణం నియోజకవర్గంలో చేపడుతున్నామని,దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని అన్నారు.సహకార సంఘాలలో సభ్యత్వం కలిగిన రైతుల పిల్లలకు స్వదేశి,విదేశి విద్యకు రుణాలు కూగా అందిస్తున్నారని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో సాంకేతికత అభివృద్ధి చెందిందని,రైతులు ఐక్యమత్యంతో సంఘాలు ఏర్పాటు చేసి ముఖ్యంగా ఫార్మర్స్ ప్రొడ్యూస్ కంపెనీలు,ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌ల ఏర్పాటు ద్వారా లాభాలు అర్జించాలని,మూలక నూరు సొసైటీ,కరీంనగర్ డైరీలు మొదట్లో చిన్నవేనని,ఐక్యమత్యం,కార్పోరేట్‌తో పోటి పడి నేడు అగ్రగామిగా నిలిచాయని,రైతులు ఆ దిశగా ఆలోచన చేయాలని అన్నారు.రైతు బాంధవుడు కెసిఆర్ అని,రైతు పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.రెండు పంటలు గతంలో 99 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం ఉంటే నేడు 2 లక్షల 59 వేల ఎకరాలలో సాగు అయిందని అన్నారు.ఇప్పటికీ ధాన్యం మిల్లులలోనే ఉందని,కేంద్రం సేకరణలో తీవ్ర జాప్యం చేస్తుందని,రైతులు,ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలని అన్నారు. జెడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే నూతన గోదాంల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయిందని,రైతులకు అందుబాటులో పాక్స్ సేవలు ఉన్నాయని,రైతులు ఉపయోగించుకోవాలని,బిజేపి నాయకులు రాష్ట్రానికి నిధుల మంజూరులో విఫలం అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి,కల్లెడ పాక్స్ చైర్మెన్ సందీప్ రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచులు సంధ్యారాణి గంగరెడ్డి, భూపతిరెడ్డి, సుధాకర్, దామోదర్, శేఖర్, ఎంపిటిసిలు ఆరే సౌజన్య తిరుపతి,రెడ్డి రత్న(గుంటి రవి),పాక్స్ డైరెక్టర్ లు కంకణాల లింగ ం,పోచమల్లయ్య,మండల పార్టీ ఉపాధ్యాక్షులు నాగిరెడ్డి గంగరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు రవి,ఉప సర్పంచ్ గంగరెడ్డి, నాయకులు పడిగెల గంగరెడ్డి,కడ మహేష్,మధు,మెడపట్ల శేఖర్,సీఈవో వేణు,అసిస్టెంట్ సీఈవో రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటువబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

జగిత్యాల రూరల్ మండల హనుమాజిపేట్ గ్రామ రామాలయ మాజీ చైర్మెన్ గడికొప్పుల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.స ంజయ్ కుమార్,జెడ్పి చైర్మెన్ దావా వసంత సురేష్.వెంట పాక్స్ చైర్మెన్ సందీప్ రావు,సర్పంచ్ బొడ్డు దామోదర్,ఉప రాజ నర్స య్య,గ్రామశాఖ నరేష్,నాయకులు రమేష్,మహేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ఒలుగుత్తుల పోచయ్య కోడలు మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గురువారం జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ పరామర్శించారు. భాగ్య ప్రసూతి సమయంలో ఇద్దరు ఆడ కవలలకు జన్మనిచ్చి మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి,భాగ్య కుమార్తె ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకొని జగిత్యాల ఎమ్మెల్యే స ంజయ్ కుమార్ సంబధిత వైద్యులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట జడ్పిటిసి మహేష్,గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రమౌళి,ఉప సర్పంచ్ వె ంకటేష్,పట్టణ పార్టీ ఎస్టీ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి,అర్బన్ మండల పార్టీ ఉపాధ్యాక్షులు తుమ్మ గంగాధర్,నాయకులు రవి,ముత్తు మీనయ్య,గంగాధర్,మల్లేషం తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలి

**- ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మి - వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరం**

**మామునూర్,ఆగస్టు04,ప్రభాతవార్త :** రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపి కొల్లి వెంకటలక్ష్మి అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలావరంగల్ మండలం బొల్లికుంట సమీపంలో గల వాగ్దేవి కళాశాలలో మామునూర్ పోలీస్ డివిజన్‌శాఖ ఆధ్వర యంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిసిపి వెంకటలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ తలసేమియా,సికిల్ సెల్ బాధితులకు రక్తదానం చేయడానికి పోలీస్ సిబ్బందితో పాటు యువత ముందుకు రావడం అభినందనీ యమన్నారు.తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం కొరత వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని మా వంతు కృషిగా కమిషనరేట్ పరిధిలో రెడ్ క్రాస్ వారి సహకారంతో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వంద మందికిగాను 72మంది ముందుకు వచ్చి రక్తదానం చేసినట్లు తెలిపారు.రక్తదానం చేసిన దాతలకు పండ్లు,సరి ్టఫికెట్లను డిసిపి వెంకటలక్ష్మి,ఏసిపి నరేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.మామునూర్ డివిజన్ పోలీస్ సిబ్బంది యువతను రక్తదానం చేయుటకు ప్రోత్స హించడంతో పాటు మామునూర్ సీఐ క్రాంతికుమార్,పర్వతగిరి సీఐ శ్రీనివాస్,ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్నలు రక్తదానం చేసినందుకుగాను డిసిపి వెంకటలక్ష్మి,ఏసిపి నరేష్‌కుమార్,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మామునూర్ సీఐ క్రాంతికుమార్,పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రాకేష్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, దేవేందర్, కృష్ణవేణి, కానిస్టేబుల్స్, వాగే ్దవి కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ నమోస్తుతే

(మొదటి పేజీ తరువాయి..)

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకొని ఆ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశ స్థాపన చేసుకోవాలి. అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకొని అమర్చుకోవాలి. పూజా సామాగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధంచేసుకోవాలి.

**వరలక్ష్మీ సాక్షాత్కారం...** వరలక్ష్మీ వ్రతానికి ఆది దేవతైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించి... నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తానని చెప్పి అతర్ధానమైంది. చారుమతి సంతోషించి.. హే జననీ! నీ కృపా కటాక్షాలు కలిగిన వారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది. అని పరిపరి విధాలుగా వరక్ష్మీదేవిని స్తుతించింది. అంతలోనే మేల్కొన్న చారుమతి అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియజేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. పురంలోని మహిళలు చారుమతి కలను గురించి విని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురు చూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారా స్నానంచేసి పట్టువస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటు చేసి ఆ మండపంపై బియ్యం పోసి పంచ పల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్ధసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణీ నమోస్తుతే! అంటూ ఆహ్వానించి ప్రతిష్టించింది. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించి, భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకుని ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లు ఘల్లున మోగాయి. రెండో ప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్న ఖచిత కంకణాలు ధగధగ మెరవసాగాయి. మూడో ప్రదక్షిణ చేయగానే అందరూ సర్వాభరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మీవ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు ఆ పట్టణంలో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారి వారి ఇళ్ల నుండి గజ తరుగ, రథ వాహనాలతో వచ్చి ఇళ్లకు తీసుకెళ్లారు. వారంతా మార్గమధ్యంలో చారుమతిని వేనోళ్ల పొగుడుతూ ఆమెకు వరలక్ష్మీదేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె చేసిన వ్రతంతో తమని కూడా మహద్భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ఏటా వరలక్ష్మీవ్రతం చేసి సకల సౌభాగ్యాలతో సిరి సంపదలతో కలిగి సుఖజీవనం గడిపి ముక్తిని పొందారు.

అధాంగపూజః పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి

చంచలాయై నమ: - పాదౌ పూజయామి
చపలాయై నమ: - జానునీ పూజయామి
పీతాంబరాయైనమ:-ఉరుం పూజయామి
కమలవాసిన్యైనమ: - కటిం పూజయామి
పద్మాలయాయైనమ: - నాభిం పూజయామి
మదనమాత్రేనమ: - స్తనౌ పూజయామి
కంబుకంఠ్యై నమ: - కంఠం పూజయామి
సుముఖాయైనమ: - ముఖం పూజయామి
సునేత్రాయైనమ:-నేత్రౌపూజయామి
రమాయైనమ: - కర్ణౌ పూజయామి
కమలాయైనమ: - శిరం పూజయామి
శ్రీవరక్ష్మైనమ: - సర్వాణ్యంగాని పూజయామి
(పుష్పాలతో అమ్మవారిని ఈ అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

## ఆరు మాసాల వరకు తల్లిపాలే పట్టాలి

**గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నవజాత శిశువులకు ఆరు మాసాల వరకు తల్లిపాలే పట్టాలని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, తల్లి పాలల్లో ఉన్న పోషకాలు వేటిలోనూ ఉండవని గూడూరు ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. గూడూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్స వాలలో భాగంగా పడమర గూడూరు కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలకు అవగాహన కలిగించారు. పిల్లలకు పాలు పట్టేటప్పుడు తల్లులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధానంగా పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రసవం తర్వాత మూడు రోజుల పాటు వచ్చే ముర్రు పాలను తప్పకుండా బిడ్డలకు పట్టించాలని, సంపూర్ణ పోషకాలతో కూడిన ముర్రుపాలు శిశువులకు ఎంతో మేలు చేస్తాయని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రామక్క, ఎఎన్ఎం ప్రమీల, ఆశ వర్కర్ గీత పాల్గొన్నారు.

# గుంజపడుగు (కాశీపట్నం) మండలాన్ని ప్రకటించాలి

**- ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లేఖ**

మంథని - ప్రభాతవార్త


విశాలమైన మంథని మండలంలో ఉన్న గుంజ పడుగు కేంద్రంగా కాశీపట్నం మండలాన్ని ప్రభుత్వం ప్రకటించి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించాలని కోరుతూ ఏఐసిసి కార్య దర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కమార్‌కు లేఖ రాశారు. గుంజపడుగు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 2019లో మంథని నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తాను లేఖ రూపంలో వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గుంజపడుగు



గ్రామంలో జనాభా పరంగా ఎక్కువగా ఉండటంతో పాటు ఇతరాత్రి సౌకర్యాలు కూడ ఉండటంతో పాటు విస్తీర్ణం దృష్ట్య పెద్దదిగా ఉండటంతో దీనిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. గుంజపడుగు మండలం ఏర్పాటు చేస్తే దీని పరిధిలోకి సిరిపురం, దుబ్బ పల్లి, బెస్తెపల్లి, ఉప్పట్ల, పోతారం, విలోచవరం, నాగారం తదితర గ్రామాలు దీని పరిధిలోకి వస్తాయని వీరికి పరిపాలన దృష్ట్య సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా గుంజపడుగు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్న తరుణంలో ఈ విషయంపైన ప్రభుత్వం ఆలోచించి గుంజ పడుగును కాశీపట్నం మండలంగా ప్రకటించాలని ఆయన కోరారు. కాగా గుంజపడుగు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఉద్యమం చేస్తున్న జెఏసి నాయకులకు తన సంపూర్ణ మద్దతును ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రకటించారు.

## అనుసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం పింపిణీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలోని నిరుపేద కుటుంబంకు చెందిన తోటపల్లి బాణయ్యకు బియ్యంను చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాలతో గురువారం బియ్యంను రామగిరి సభ్యులు పంపిణీ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలోన నిరు పేద కుటంబంకు చెందిన తోటపల్లి బాణయ్య కూతురి వివాహం సందర్భంగా వారికి ఎంతో కొంత సమాయార్థం సహాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర బిజేపి నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి (అనుసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్) ఆదేశాలతో రామగిరి మండలంలోని బిజేపి నాయకులు మూల్మురి శ్రీనివాస్ క్వింటల్ బియ్యంను అందించారు. ఆయన వేంట నాయకులు భుమేష్, రాజు, రమేష్ తదితరులున్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.....**

రామగిరి మండలంలోని లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో కూడా పన్నూరు గ్రామంలోని నిరుపేద కుటుంబంకు చెందిన తోటపల్లి బాణయ్యకు బియ్యంను గురువారం లయన్స్ క్లబ్ రామగిరి వారి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సైండ్ల తిరుపతి, తదితర ప్రతినిధులున్నారు.

## విధులకు గైర్హాజరైతున్న కార్మికులకు కౌన్సిలింగ్

రామగిరి-ప్రభాతవార్త

అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు, జిడికె10 గనుల్లో విధులు నిర్వహిచకుండా వివిధ కారణాలతో గైర్హాజరైతున్న కార్మికులకు నేడు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం పరిధిలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టు, జిడికె10 గనుల్లో విధులు నిర్వ హింస్తున్న పలువురు ఉద్యోగులు విధులు నిర్వహిచకుండా గైర్హాజరై తున్నారని వారికి నేడు ఏపిఎ జీయం ఎన్‌వికె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిచడం జరుగుతుందని అధికార ప్రతినిధి ప్రకటనలో తెలిపారు. గైర్హాజరైతున్న ఉద్యోగులందరు వారి కుటంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు.

## తల్లిపాలే బిడ్డకు శేయస్కరం:సర్పంచ్ పద్మ

రామగిరి-ప్రభాతవార్త



ప్రతి బిడ్డకు తల్లిపాలే శేయస్కరమని కల్వచర్ల గ్రామా సర్పంచ్ గంట పద్మ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సావల్లో పాల్గోన్న సర్పంచ్ పద్మ ముందుగా వారికి కేంద్రం నుంచి వచ్చిన పోష్టిక ఆహారంను పంపిణీ చేశారు. అనతరం అమె మాట్లాడతూ ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని దీంతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంతే కాకుండా బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనుకయ్య, అంన్వాడీ కార్యకర్త రజిత, తదితరులున్నారు.

## మంథనిలో తల్లిపాల వారోత్సవాలు

మంథని - ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతం వారికి పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుగుణ, ఎఎన్‌ఎంతో పాటు తల్లులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్టం

**- మంథని జడ్పీటీసీ తగరం సుమలత**

మంథని రూరల్ - ప్రభాతవార్త



పిల్లలు ఆరోగ్యంగా పెరగటానికి వారికి తల్లిపాలు ఎంతో శ్రేష్టమని తల్లిపాలు ముఖ్యంగా ముర్రిపాలు సేవించే విధంగా తల్లులు చూడాలని అలాంటి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. గురువారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅథితిగా హజరైన జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ మాటాల్డుతూ తల్లులు గర్భవతిగా ఉన్న సమయం నుండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవటంతో పాటు పిల్లలకు తల్లిపాలు పట్టించటం తప్పనిసరిగా చూడాలన్నారు. తల్లిపాలల్లో అనేక రకాల పోషకాలు రోగనిరోదక శక్తి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తల్లులకు ఆమె పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిపి కొండ శంకర్, టిఆర్‌ఎస్ నాయకుడు తగరం శంకర్‌లాల్, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, తలులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామానికి చెందిన లాబ్దిదారుకు రామగిరి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గురువారం పంపిణీ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి లావణ్య అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు గతంలో చేయించుకున్నారు. ఈ క్రమంలో అయన ఆర్థిక సహాయంను కోరుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధరఖాస్తు చేసుకోగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి రెఫర్ చేయ్యగా అమెకు రూ.60 వేల విలువ గల చెక్కు మంజూరైందని, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో లాబ్దిదారుకు అందివ్వడం జరిగిందని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు చిందం మహేష్, గ్రామా శాఖ అధ్యక్షులు ఏరావెళ్ళి పురుషోత్తమ రావు, తదితరులున్నారు.

## ట్రిని డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థుల్లో పట్టుదల ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ట్రినిటి విద్యా సంస్థ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటి డిగ్రి కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. యూనివర్శిటీ ప్రకటించిన సెమ్ 6 ఫలితాలో కె.అభినయా, నిఖిత, సంధ్య, ప్రతూష, సుస్మిత మంచి గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరాల రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గంపెడు ఆశతో గల్ఫ్‌కి, శవమై శవపేటిలో ఇంటికి

**-స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం**

**-నెల క్రితం ఇరాక్‌లో పల్లిమక్త వాసి మృతి**

**-గ్రామంలో విషాదం**

కోనరావుపేట,ప్రభాతవార్త

కుటుంబాన్ని పోషించేందుకు ఎన్నో ఆశలతో గల్ఫ్‌కు వెళ్లిన వలసజీవి ఐదు నెలలకే శవమై శవపేటిలో ఇంటికి రావడంతో ఆ కుటుంబం రోధిస్తున్న తీరు చూపరులను కంటతడిపెట్టించిన సంఘటన కోనరావుపేట మండలం పల్లిమక్తలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎనగంటి దేవరాజు(32) ఇరాక్‌లో నెల రోజుల క్రితం కొలనులో పడి మృతి చెందాడు. గత కొన్నేళ్లుగా దేవరాజు బతుకు దెరువు కోసం ఇరాక్ వెళ్లుతున్నాడు. అక్కడి ఓ కంపెనీలో మేషన్‌గా పని చేస్తున్నాడు. ఐదు



నెలల క్రితం సెలవుపై ఇంటికి వచ్చి తిరిగి వెళ్లాడు. జూలై 9న బక్రీద్ సందర్భంగా దేవరాజు సహా కంపెనీలో పని చేస్తున్న 40మంది విహారయాత్ర వెళ్లారు. అక్కడ ఉన్న పెద్ద కొలనులో స్నానం చేసేందుకు దేవరాజు దిగాడు. దీంతో లోతు బాగా ఉండడంతో మునిగిపోయి మృతి చెందాడు. అక్కడే పని చేస్తూ గత నెల 15న ఇంటికి వచ్చేందుకు ఏర్పాట్లు చేసు కుంటుండగా ఈ సంఘటన దేవరాజు కుటుం బంలో విషాదాన్ని నింపింది. మృతునిక శవపేటిక గురువారం ఇంటికి చేరడంతో స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శవపేటిక పై కుటుంబసభ్యులు గుండెలు అవిసేలా రోధించడంతో అందరికి కంటతడి పెట్టించింది. నిరుపేద కుటుంబం కావడంతో శవపేటికను విమానాశ్రయం నుంచి ఇంటికి తేవడానికి కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మృతుని తండ్రి పోశయ్య గత కొన్నేళ్ల క్రితమే పాముకాటుతో మృతి చెందగా, అన్న కొడుకు సంజీవ్ కూడా ఊర చెరువులో పడి ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని విధి వెంటాడుతూనే ఉంది. దేవరాజుకు భార్య లాస్య, కూతుళ్లు అన్విత(8), మనస్విని(3), తల్లి లచ్చవ్వ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని సర్పంచ్ జిన్న అనిల్, ఉపసర్పంచ్ మిర్యాల కిషన్, బీజేపీనాయకులు నాగార్జున కోరారు.



## అక్రమ అరెస్టులతో నిజాలను ఆపలేరు

**- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు చెల్లించే వరకు పోరాటం ఆగదు**

**- కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



అక్రమ అరెస్టులతో మా పోరాటం, ఉద్యమం ఆగదని, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వాపస్ ఇచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన న్యాయం కోసం పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. గురువారం ఉదయం ఆయనను వన్‌టౌన్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఆర్ఎఫ్‌సిల్ గేట్ ముందు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో బహిరంగ విచారణకు హాజరు కావడానికి వీలు లేకుండా పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక శాసన సభ్యులు బాధ్యత తీసుకొని మోసపోయిన కార్మికులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలు చర్చకు రావాలని, ఆధారాలు చూపించాలని చెప్పి ఈ రోజు పోలీసు బలగాలతో అరెస్టులు చేపించి తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి డబ్బులు ఇచ్చే వరకు మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## వయో శ్రేష్ఠ సమ్మాన్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 1న వివిధ రంగాల్లో విశేష కృషి, ప్రతిభ చూపిన 60 ఏళ్ల పైబడిన వారు, జిల్లాలోని వయో వృద్ధులకు సేవలు, సంక్షేమ కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలకు వివిధ కేటగిరిల్లో వయో శ్రేష్ఠ సమ్మాన్ అవార్డుల కేంద్ర ప్రభుత్వం సత్కరిస్తుందని, దీనికి గాను దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధ సంక్షేమ శాఖాధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తులు చేసుకో వాలని, మరిన్ని వివరాలకు 9440852495 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## టిఎంఆర్ గర్ల్స్ స్కూల్‌ను తనిఖీ చేసిన డిఎండబ్ల్యూఓ

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



పెద్దపల్లిలోని టిఎంఆర్ గర్ల్స్ స్కూల్‌ను డిఎండబ్ల్యూఓ మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ గురువారం తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్య సమస్యలు, భోజన సౌకర్యం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, వార్డెన్ నజియాలకు సూచించారు. పిల్లల విషయంలో జాగ్రత్తలు వహించాలని, స్కూల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సి అంబేద్కర్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, వార్డెన్ నజీయాతోపాటు స్కూల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారితోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ అవినీతి సవాళ్లకు బ్రేకులు వేసిన పోలీసులు

**- ఎమ్మెల్యే సహా మాజీ ఎమ్మెల్యే, మాజీ శాప్ చైర్మన్ గృహ నిర్బంధం**

**- అందరి నోట బాధితులకు న్యాయం చేయాలనే మాట**

**- సుల్తానాబాద్ సమీపంలో తీన్మార్ మల్లన్న అరెస్ట్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల నియామకంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు బహిరంగంగా సిద్ధమైన వేళ పోలీసులు రంగ




ప్రవేశం చేసి వేదికను అడ్డుకున్నారు. రామగుండ నియోజక వర్గంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన అనుచర వర్గంతో నిరుద్యోగులకు ఆర్ఎఫ్‌సిఎల్ పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి వసూలు చేసిన కోట్లాది



రూపాయలపై విచారణ జరిపేందుకు తీన్మార్ మల్లన్న తీవ్రమైన ఆరోపణ చేశారు. గతంలో ఎమ్మెల్యే అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పి వసూలు చేశారని, ఈ విషయంలో ఎమ్మెల్యే బాధ్యత వహించి కార్మికుల పైసలు వాపసు చేయాలని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు కూడా డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బిజెపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సోమారపను సత్యనారాయణ కూడా టిఆర్ఎస్ ఎమ్మెల్యే చందర్‌పై ఆరోపణలు గుప్పించిన వేళ ఈ బహిరంగ చర్చా వేదికకు రంగం సిద్ధం అయ్యింది. ఆర్ఎఫ్‌సిఎల్ గేట్ ముందు 4వ తారీఖు ఉదయం 10గంటలకు బహిరంగ చర్చావేదికలో పాల్గొని మల్లన్న ఆరోపణలు నిరూపించాలని కోరుకంటి చందర్ ప్రతిసవాలు చేశారు. సోమారపు సత్య నారాయణను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కూడా బయటకు రాకుండా పోలీసులు కట్టడి చేశారు. మొత్తం మీద గోదావరిఖని పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొని ఉంది. తీన్మార్ మల్లన్నను అరెస్ట్ చేశారని తెలియడంతో పరిస్థితి సద్దుమణిగినట్లయ్యింది.

**ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయండి...**

**- కోరుకంటికి తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి**

ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాలు పెట్టిస్తామని రామగుండం నియోజక వర్గంలో కొంత మంది అమాయక కార్మికుల నుంచి వసూలు చేసి డబ్బులు వాపస్ ఇప్పించేందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చొరవ తీసుకోవాలని తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం సాయంత్రం ఆయన వార్త విలేకరితో మాట్లాడారు. తాను అన్ని ఆధారాలతో వస్తుంటే... దారి మధ్యలో పోలీసులచే అరెస్ట్ చేయించడాన్ని ఆయన ఖండించారు. ఉండేందుకు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేస్తే రాజకీయంగా సమాధి అవుతారని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న హెచ్చరించారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

**- గృహ నిర్బంధం చేసిన మీ మెడలు వంచి డబ్బులు ఇప్పిస్తాం**

**- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రతిపక్ష నాయకులకు కనీస మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఆయనను గృహ నిర్బంధం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ భరితంగా సాగుతున్నటువంటి రామగుండం నియోజక వర్గంలోని ఆర్ఎఫ్‌సిఎల్‌లో దాదాపు 790 మంది వద్ద రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టిఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి ఆయన ప్రధాన అనుచరులు దాదాపుగా 40 నుంచి 50 కోట్ల వరకు సామాన్య ప్రజల వద్ద ఒక్కొక్కరికి 8 నుంచి 12లక్షల దాకా వసూలు చేసి వారికి ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి చివరికి వారి కుటుంబాలను రోడ్డున పడేయడం జరిగింది. బాధితుల పక్షాన బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఒక రోజు నిరాహార దీక్షకు పిలుపునిస్తే పోలీసుల అండతో వారిని గృహ నిర్బంధం చేసి ప్రధాన పార్టీల నాయకులందరినీ ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేస్తూ, నియంతృత్వంగా పోలీఉల అండతో బాధితుల అందరికీ న్యాయం జరిగే వరకు వారి డబ్బులు వారికి తిరిగి ఇచ్చేంత వరకు బిజెపి అండగా ఉంటుందని, అంతేగాకుండా సిబిఐ విచారణ కూడా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈచర్చల్లో పాల్గొనడానికి వస్తున్న టువంటి తీన్మార్ మల్లన్న కూడా అక్రమంగా అరెస్ట్ చేసి జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని బిజెపి తరుపున తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులే ప్రజలకు, సామాన్యులకు ద్రోహం



చేస్తే వారిని రక్షించే వారు ఎవరు వారికి అండగా ఉంటున్నవుంటి ప్రతిపక్ష నాయకులను అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గు చేటని అన్నారు. కార్య-క్రమంలో బిజెపి కార్పొరేషన ⁼ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, నాయకులు గాండ్ల ధర్మపురి, మంచికట్ల బిక్షపతి, కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, నాయకులు పల్లికొండ నర్సింగ్, దబ్బెట కమలాకర్, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, డేవిడ్ రాజు, పెంద్యాల రవి కుమార్, బడి రాము, సంపంగి శ్రీనివాస్, జనగామ సాగర్, చల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## 11వ రోజు కొనసాగిన విఆర్ఎల నిరవధిక సమ్మె


*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*




హామీలను అమలు చేయాలని కమాన్‌పూర్ మండల విఆర్ఎల జెఎసి నిరవధిక సమ్మె 11వ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా కమాన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా వెళ్లి అనంతరం వినతి సమర్పించారు. హామీలను అమలు చేసేంత వరకు విఆర్ఎల సమ్మె ఆగదని ఈ సందర్భంగా మండల విఆర్ఎల జెఎసి అధ్యక్షులు జి.కోటేష్ అన్నారు. ఈ సమ్మె శిబిరంలో గౌరవ అధ్యక్షులు సత్తయ్య, ఉపాధ్యక్షులు స్వప్న, శివ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి.అజ్మల్‌తోపాటు వెంకటస్వామి, డి.సాగర్, ప్రేమ్ కుమార్, రాజేందర్, వీరలక్ష్మి, నరేష్, రజిత, రాజన్న తదితరులున్నారు.

## ఘనంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



జిల్లా కేంద్రంలో గురువారం అంబేద్కర్ కూడలి వద్ద ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, మహానీయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి, బిఎస్‌పి నాయకులు సాగర్, మహానీయుల సంఘం నాయకులు తుంగ రామరాజు తదితరులున్నారు.

## బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం

### జూలపల్లిలో తీన్మార్ మల్లన్న

ఎలిగేడు,ప్రభాతవార్త :



రామ గుండం ఆర్ఎఫ్‌సిఎల్ కంపెనీలో ఉద్యోగాలు పెట్టిస్తామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అను చరులు నిరు ద్యోగులను నమ్మించి ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేసి మోసం చేశారని బాదితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని తీన్మార్ మల్లన్న అన్నారు. సవాళ్ల ప్రతి సవాళ్ల మధ్య గురువారం హైదరబాద్ నుండి బయలుదేరిన తీన్మార్ మల్లన్న వద్ద పెద్దపల్లి సీఐ ప్రదీప్‌కుమార్, సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్‌కుమార్‌లు అరెస్టు చేసి జూలపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు విషయం తెలుసుకున్న రామగుండం ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు పెద్ద ఎత్తున జూలపల్లి పోలీస్ స్టేషన్ చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అన్ని ఆధారాలతో రామగుండం బయలుదేరిన నన్ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వాస్తవాలను కర్మరుగు చేయడానికి రాజకీయ నాయకులకు చేతులు కలిపారని విమర్శించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానన్నారు. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,పొత్కపల్లి ఎస్సై శీలం లక్ష్మణ్, సుల్తానాబాద్ ఎస్సై ఉపేందర్రావులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం ఇస్తూ వీఆర్ఏల నిరసన

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



రాష్ట్ర వీఆర్ఏ ఐక్య కార్యచరణ కమిటి ఇచ్చిన పిలుపు మేరకు ఇల్లందకుంట మండల వీఆర్ఏల జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం సమ్మెలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం ఇస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, వీఆర్ఏలు ప్రజలకు,ప్రభుత్వానికి వారధులుగా నిలుస్తూ అన్ని సంక్షేమ పథకాలను కుల,ఆదాయ,నివాస ధృవీకరణ పత్రాలను, కళ్యాణలక్ష్మీ, షాదీముబ్బారక్ పథకాల విచారణలో వీఆర్ఏల అవసరాలను గుర్తించి తమ న్యాయమైన డిమండ్లయిన వీఆర్ఏల పేస్కేల్ జీవో, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలను చేపట్టాలని ఇట్టి జీవోలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ప్రధాన కార్యదర్శి భైరుమల్ల సంపత్, కోశాధికారి దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, ఇతర వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట మాజీ ఎంపిపి ధర రమేష్ బాబు,కాంగ్రెస్ నాయకులు చందా రాదా కిషన్,ప్రతాప రెడ్డి,గంగ రెడ్డి,భూమయ్య,నాగరాజు,వేణు,సుధాకర్ రెడ్డి లు ఉన్నారు.

## సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 9 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిభిరానికి బేడ బుడగ జంగాల సంఘం, బుడుబుక్కల సంఘం కలిసి ఉమ్మడిగా మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సాధన సమితి మండల అధ్యక్షులు గడపదొక్కలేని స్థితిలో ఉన్నప్పుడు దేనికోసం ఇన్ని సంవత్సరాలు జెండా మోశారని ఆయన అన్నా రు. బుడబుక్కల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ మాటా్లడుతూ మల్లంపల్లి మండల ఉద్యమం ప్రారంభమైనప్పుడు కేవలం ఆరుగురు వ్యక్తులున్నారని, ప్రస్తుతం వేలాది మంది ఉద్యమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్ల మల్లయ్య, తూర్పాటి ఐలయ్య, శ్రీను, జంపయ్య కుమార్, చిల్ల రాజు, చిల్ల డేవిడ్, కిషోర్ శేఖర్, రమేష్, శ్రీను, భూపతి, వెంకన్న, భూపతి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం అంబేద్కర్ కూడలి వద్ద పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మహనీయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన వేడుకలు మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని కైలాసం అన్నారు. అదేవిధంగా పాత్రికేయులు ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో అహర్నిశలు కష్టపడుతూ తమ అమూల్యమైన జీవితాలను ఫణంగా పెట్టి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి, బీఎస్పీ నాయకులు సాగర్, మహనీయుల సంఘం నాయకులు, తుంగ రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

### 10వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



వీఆర్ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, పదోన్నతులపై ప్రభుత్వం ప్రకటించిన జీవోలు విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆద్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో సమావేశానికి వచ్చిన రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్‌కు వినపతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కాగా వీఆర్ఏల జిల్లా జేఏసీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 10 రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కందుకూరి బాపుదేవ్, కరీంనగర్ వీఆర్ఏ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, జనరల్ సెక్రటరీ కిన్నెర కొమురయ్య, జిల్లా జేఏసీ కన్వీనర్ పూరెల్ల మధు, డైరెక్ట్ రిక్రూట్ వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టిరవి, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, చందన, స్వాతి, మమత, శైలజ, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, గాండ్ల నవీన్, వెంకట్‌రెడ్డి, అందెరవి, రాజు, హరీష్, సురేష్,గోనెల సంపత్, రొడ్డ రమేశ్ తదితరులున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి సీఎం కేసిఆర్ కృషి

### జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త



రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జగిత్యాల అర్బన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ 2 నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ను జెడ్పి క్వాడర్స్‌లో మర్యాదపూర్వకంగా కలువగా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జెడ్పి చైర్ పర్సన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కరబుజ రవీంధర్, కార్యదర్శి అంజయ్య,ఉపాద్యాక్షులు రామ స్వామి, కిషన్, కోశాధికారి గంప రాములు, అసోసియేట ్ అధ్యక్షులు బాల మురళి కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేశ్వర్ రావు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

### లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతే చర్యలు తప్పవు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రాజవర్థన్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్ నుంచి కాల్వశ్రీరాంపూర్ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీసులు గ్రామస్థులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై గ్రామస్థులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు.డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు మీదికి తెచ్చుకోవద్దని గ్రామస్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి అన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన వీఆర్ఏలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు ప్రభుత్వం అసెంబ్లీలో వచ్చిన హామీలను నెరవేర్చాలని చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 11వ రోజుకు చేరింది. తహసీల్దార్ కార్యాలయం నుండి ప్లాకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి స్వామి, జేఏసీ కోఆర్డినేటర్ చీదురు నరేందర్, మండల ఉపాధ్యాక్షుడు ఎండి హైదర్, పూదరి కుమార్, దాసరి విష్ణు, రాజకుమారి, రజితలతో పాటు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిన్నకోమటిపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా గురువారం తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలిచ్చే తల్లులకు, గర్భవతులకు హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.మోహన్‌రెడ్డి తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుండి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు జరుతాయన్నారు. ప్రసవం తర్వాత వెంటనే వచ్చే తల్లి ముర్రు పాలు బిడ్డకు అమృతం లాంటివని సంజీవని లాంటివని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు బిడ్డకు పట్టించాలన్నారు. తెలిపారు. చంటి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలనే ఇవ్వాలన్నారు. ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం ఇస్తూ రెండు సంవత్సరంల వరకు తల్లి పాలనే ఇవ్వాలని సూచించారు. తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలు పెరుగుతాయని అలాగే తల్లీ బిడ్డల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని, వెంటనే గర్భం రాదని, తల్లికి భవిష్యత్తులో గర్భాశయ రొమ్ము క్యాన్సర్ రాకుండా రక్షణను ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.మోహన్‌రెడ్డి, ఎన్ఎమ్ మమత, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఆశాలు సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఫ్రేండ్లీ ప్రభుత్వం టిఆర్ఎస్ : ఎమ్మెల్యే సంజయ్

*జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జగిత్యాల అర్బన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ 2 నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వాడర్ స్ లో మర్యాదపూర్వకంగా కలువగా శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన ్షనర్లకు,ప్రభుత్వ ఉద్యోగులకు లాభం చేకూరింది అని వారికి అండగా ఉంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రేండ్లీ ప్రభుత్వం అని అన్నారు.రాష్ట్ర వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు,పెన ్షనర్లకు 43 శాతం



ఫిట్మెంట్, 30 శాతం అదనపు ఫిట్ మెంట్ మంజూ రు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం అంశాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి గారు దృష్టి సారించా రన్నారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జగిత్యాలను జిల్లాగా చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే ందుకు కృషి చేస్తున్నామని,మెడికల్ కాలేజి సైతం ముఖ్య మంత్రి గారు మంజూరు చేశారని అన్నారు. పరంగా 2.5 శాతం ఉన్నా,పన్నుల పరంగా 5 శాతం అందజేస్తున్నామని అన్నారు. 100 కోట్లతో రోల్ల వాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని, రహా దారులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పెన్షనర్లకు భవనం విషయంలో కృషి చేస్తు న్నామని, ఇఎచ్ఎస్ కార్డు నగదు రహిత లావాదేవీల అమలుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరబుజ రవీంధర్, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యాక్షులు రామ స్వామి,కిషన్, కోశాధి .కారి గంప రాములు, అసోసియేట ్ అధ్యక్షులు బాల మురళి కృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు

# పాఠశాలకు మైక్‌సెట్ విరాళంగా అందజేసిన వైద్యులు

*జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇద్దరు ప్రముఖ వైద్యులు రూ.15 వేల విలువ గల మైక్‌సెట్‌ను విరాళంగా అందజేసారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు సూర్యప్రకాష్ చిన్ననాటి మిత్రుడు,హైదరాబాద్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా.వేదప్రకాష్ పెడియాట్రిక్ సర్జన్ డా.మారుతీలు మైక్ సెట్‌ను కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిశ్యత్తు విధ్యార్థుల చేతుల్లోనే ఉందని,కావున బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల అవసరాల కోసం తమ సహాయం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ పాఠశాల అవసరతను గుర్తించి సహాయం చేయడం అభినందనీయం అన్నారు.ఈ సంధర్భంగా పాఠశాల తరుపున దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీనియర్ నాయకుడు బోనాల రాజేశం మృతి

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గంగుల

*కరీంనగర్ కలెక్టరేట్ ,ప్రభాతవార్త:*



టిడిపి సీనియర్ నాయకుడు, కరీంనగర్ గ్రంథాలయ మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బోనాల రాజేశం అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. ఆయన మరణం పట్ల పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు నగరంలోని రాంనగర్‌లో ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంనగర్‌లోని ఆయన నివాసంలో బోనాల రాజేశం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోనాల రాజేశం మృతి పార్టీకి తీరని లోటని మంత్రి తెలిపారు. మంత్రి గంగుల వెంట మేయర్ వై.సునీల్‌రావు కార్పొరేటర్లు తదితరులున్నారు.

**పొన్నం ప్రగాఢ సంతాపం**

బోనాల రాజేశం అకాల మృతి పట్ల మాజీ పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో వారి కుటుంబానికి ప్రగాఢ సానూభూతి సంతాపం తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాజేశం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారి ఆకస్మిక మరణానికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

**బోనాల రాజేశం మరణం బాధాకరం**

సీనియర్ రాజకీయ నాయకుడు బోనాల రాజేశం ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రైతు ఉద్యమ నేత పోలాడి రామారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలతో పార్టీల నాయకుల ప్రేమాభిమానాలు పొందిన బోనాల రాజేశం మరణం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రాజేశం మరణం తీరని లోటని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

## తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా

*గొల్లపల్లి ప్రభాతవార్త*



ప్రతి సంవత్సరం తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించడం జరుగుతుందని తల్లి పాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని అంగన్వాడి టీచర్ వూట్కూరి రమదేవి అన్నారు.గొల్లపల్లి మండలం రాఘవపట్నం 4వ అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మడ్డి జలజ తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు.

బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించడం ద్వారా మొదటి టీకా ప్రారంభమవుతుందన్నారు. పుట్టిన పసిపిల్లలకు శక్తితో పాటు శారీరక అనుభంద పోషకాహారం ఇవ్వటం ప్రారంభించాలని తెలిపారు.ముఖ్యంగా పాలిచ్చే తల్లులకు వారిలో రొమ్ము క్యాన్సర్‌ల ముప్పు,డిప్రెషన్‌ల సమస్య,అధిక బరువు తగ్గుతుందన్నారు. పాలు ఇవ్వటం వలన పిల్లలకే కాకుండా తల్లులకు కూడా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్‌తో పాటు ఆశా వర్కర్స్ కోమలత,మల్లేశ్వరి,ఆయా శోభ,పిల్లలు,గర్భిణిలు,బాలి ంతలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్సి జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల యూనిట్ 2నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాలలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిని తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలువగా,వారిని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అబినందించారు.అనంతరం ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్‌కు సంభందించిన సమస్యలపై స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.పెన్సన్ భవనం సందర్శించి పెన్షనర్స్‌లపై చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరబుజ రవీంధర్,కార్యదర్శి కంటే అంజయ్య,ఉపాద్యాక్షులు గడప రామస్వామి,కిషన్,కోశాధికారి గంప రాములు,అసోసియేట్ అధ్యక్షులు బాల మురళి కృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేశ్వర్ రావు,ప్రచార కార్యదర్శి పోలుకూరి చిన్న రాజయ్య కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్

*రామడుగు, ప్రభాతవార్త:*



కరీంనగర్‌లో ఈ నెల 18న జరిగే సిపిఐ 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రామడుగు మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సంధర్భంగా సృజన్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం దోపిడి లేని సమాజం కోసం మార్క్సిసం, లెనినిజం సిద్ధాంతాలకు అనుగుణంగా సమసమాజ స్థాపన కోసం సిపిఐ పార్టీ వీరోచిత పోరాటాలు చేస్తోందన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీ కేసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు కనీస సౌకర్యాలైన మౌళిక వసతుల కల్పనకై ఎర్ర జెండా నీడన బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొడిశాల తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేశ్, నాయకులు ఎగుర్ల మల్లేశం, కీర్తి కుమార్ తదితరులున్నారు.

# వైభవంగా సుదర్శన పెరుమాళ్ తిరునక్షత్రోత్సవం

*కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:*



సుదర్శన పెరుమాళ్ తిరు నక్షత్రోత్సవం పలు ఆలయాల్లో గురు వారం వైభవంగా నిర్వ హించారు. అభిషేక అర్చనలు, హవనాలు, యాగాలు చేశారు. మహా శక్తి ఆల యంలో సుదర్శన, లక్ష్మీనర్సింహా మహాయాగం నిర్వ హించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పుణ్యాహవాచనం, విశ్వక్సేనారాధన, సుదర్శన నారసింహా మూర్తులకు విశేషాభిషేకం, యాగం శాస్త్రోక్తంగా జరిపారు. ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ సతీష మణి అపర్ణ పూజల్లో పాల్గొన్నారు. విద్యానగర్ 39 వ డివిజన్ పరిధిలోని లక్ష్మీ వెంకటేశ్వరాలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

# కెవిపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*




కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్‌ను గురువారం మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్ మాట్లాడుతూ ఈనెల 7,8,9 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7వ తేదీన ప్రదర్శన బహిరంగ సభ 8వ తేదీన ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధిగా కేరళ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి దళిత సోషన ముక్తి మంచ్ జాతీయ అధ్యక్షుడు కె.రాధాకృష్ణన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో రాజ్యాంగం హక్కులకై అణగారిన కులాల సంక్షేమ పథకాలు అందరికీ అందాలని, ఈ మహాసభలో పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి సంపత్ నగర అధ్యక్ష కార్యదర్శులు గాజుల కనకరాజు, పులిపాక సాయికుమార్, జిల్లా నాయకులు గొట్టముక్కల సురేస్, సాహు, వినయ్ పాల్గొన్నారు.

## ఘనంగా పారమిత పాఠశాలల ఫౌండర్స్ డే వేడుకలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



నగరంలోని పారమిత పాఠశాల, పారమిత ఎక్స్ ఫ్లోరిక విద్యాసంస్థలలో పారమిత పాఠశాలల అధినేత జన్మదినాన్ని పురస్కరించుకుని పుట్టిన రోజు సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను పాఠశాల అధినేత ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల తరపున సహాయ వెల్ఫేర్ సొసైటీ అనే అనాధ ఆశ్రమానికి ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ శుభ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఇ.ప్రసాదరావు మొక్కలు నాటి విద్యార్థులతో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రసాదరావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రాజేశ్, రశ్మిత, అనూకర్ రావు, వినోదరావు, ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ఠ, ఎస్వోడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిఇఒకు ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్‌ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎబివిపి నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ కన్వీనర్ గుడెల్లి లక్ష్మీపతి మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. పిల్లలముందు ఉపాధ్యాయులను తక్కువ చేసి మాట్లాడడం, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపించారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థులకు అర్హతలు ఉన్న డోనేషన్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నుండి అటల్ టింకరింగ్‌ల్యాబ్ నిధులు మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం లేదని అనిధులను తన స్వంత ప్రయోజనాలకు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లెల రాకేష్, నగర సంయుక్త కార్యదర్శి సంహిత్, లా ఫోరం ఇంచార్జీ నక్క ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌నువివరణ కోరగా తను ఎవరితో దూరుసుగా ప్రవర్తించలేదని నా నిబంధనల మేరకు విధులను నిర్వర్తించానని అన్నారు.

## నాగుల మల్లయ్య పురస్కారాలు ప్రధానోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



నాగుల మల్లయ్య పురస్కారాలను పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో కళా కారులకు నాగుల సత్య నారాయణ గౌడ్ అంద జేశారు. గురువారం నాగుల మల్లయ్య 35వ సార్మక పురస్కార ప్రదాన్లో వతలను ప్రకృతి ప్రకాష్, కళాకారుడు గుగ్గిళ వర్మురాం గౌడ్‌ను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగుల మల్లయ్య పురస్కారాలు ప్రతి సంవత్సరం కళాకారులను ప్రోత్సహించడానికి అందజేయడం జరుగుతుందని అన్నారు.నాగుల మల్లయ్య ఎసి,బిసి వర్గాల ప్రజలకు ఎంతో సహాయం చేసే వాడు అని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగుల సంతోష్ గౌడ్, కాంగ్రెస్ ఎసి సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,సలీం,రవి,చొప్పదండి ప్రకాష్, రవి,సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



నెహ్రూ యువకేంద్రం, నవతరం యూత్‌వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ పోస్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను ఇంట్లో బయటి ప్రదేశాలలో కూడా వాడవద్దని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలో మాత్రమే వేయాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు సహకరించి స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడూరి శివకృష్ణ, ఏముండ్ల రాకేష్, పెద్ది సంపత్, కొత్త అఖిల్, గుంటి రాజు, గోపుల అనుదీప్, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించు కోవాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తైన సందర్భంగా ప్రతి ఒక్క ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగర వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటింటికి ఉచితంగా జాతీయ జెండాలను పంపిణీ చేస్తుందని అన్నారు. ఆనాడు తెల్లదొరలను ఎదురించడంలో ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలను చేశారని గుర్తు చేశారు. వారి త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటిపై తప్పకుండా మువ్వన్నెల జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు.

## ముస్తాపనగర్ సర్పంచ్ సస్పెండ్ ఎత్తివేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం ముస్తాపనగర్ మహిళ సర్పంచ్ సస్పెన్షన్ ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాజన్న జిల్లా ఇంచార్జి మ్యకల మునీందర్ డిమాండ్ చేశారు. ముస్తాపనగర్ సర్పంచ్ సస్పెండ్ ఎత్తివేయాలని కలెక్టరేట్ ఎదుట అఖిల భారత యాదవ సంఘం అధ్వర్యంలో కలెక్టర్ ధర్నాను బలవంతంగా అరెస్టు చేయడం బహిజన సమాజ్ పార్టీ రాజన్న జిల్లా ఇంచార్జి మ్యకల మునీందర్ తీవ్రంగా ఖండించారు.గ్రామ పంచాయితి పరిధిలో వర్క్ చేసిన నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేసినందుకు ప్రశ్నించినందుకు సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలి కాని సస్పెండ్ చేయడం సరైందికాదని ఆరోపించారు. వెంటనే మహిళ సర్పంచ్ సస్పెన్షన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కుంట శ్రీనివాస్,మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను, చంద్రు నాయక్, స్వామిగౌడ్, లింగంపెల్లి మధుకర్ , దేవరాజ్, నంద్యానాయక్, రాజబాబు, కొమురయ్య, టౌన్ ప్రెసిడెంట్ అన్వర్ దాసు బాను తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఆలయంలో డిఎస్‌వో ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జగిత్యాల కృష్ణనగర్ లోని సాయి ఆలయంలో గురువారం జగిత్యాల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె.చందన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భగా ఆలయ అర్చకులు వేణు మాధవ చార్య,సంజయ్ వేద ఆశీర్వచనం గావించి శాలువా,ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.రాకేష్ కుమార్,ఆలయ ధర్మ కర్తలు డా.సతీష్ కుమార్,నాగుల కిషన్ గౌడ్,ఎలుగందుల సత్యనారాయణ, మార కైలాసం,కళాశ్రీ గుండేటి రాజు,కిషన్ రావు,తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయ నిర్మాణానికి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన శ్రీ సాయి కాంక్రీట్ మిల్లర్ యజమాన్ని కెల్లెటి మల్లేశం మంగ దంపతులు విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డికి 51,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలలో పౌష్టిక విలువలు

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



తల్లి పాలలో పౌష్టిక విలువలు ఉంటాయని తల్లులు తమ పిల్లలకు విధిగా పాలను పట్టాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లులు పాలు పట్టడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తేనే వారిలో ఎదుగుదల ఉంటుందని అన్నారు. పౌష్టికాహారం అందకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని అన్నారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని అన్నారు. ఈసందర్భంగా పిల్లలకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. అశ్రిత, ఆయుష్ డా. ప్రేమ్‌కుమార్, సిహెచ్ఒ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఎఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు ఇ. రామలక్ష్మి, సి.హెచ్. లక్ష్మీనర్సమ్మ, జి. రమ, ఆశ వర్కర్ మంజుల, అంగన్‌వాడి ఆయాలు, పలువురు గ్రామస్తులు తల్లులు మహిళలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిపై చర్యలుతీసుకోవాలని చొప్పదండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎస్సై ఉపేంద్రచారి కి ఫిర్యాదు చేశారు. రేవంత్‌రెడ్డి పిసిసి పదవిని డబ్బులు పెట్టి కొన్నడాని బ్లాక్‌మెయిల్ రాజకీయలు చేసి వ్యాపారస్తుల నుండి డబ్బులు మీడియా సమావేశంలో కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొనడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తల నాయకుల మనోభావాలను ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసారని పేర్కొన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రాజేశం, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, సంబోజీ సునీల్, కునమల్ల రాజశేఖర్, కడారి శేఖర్, మావురం రాములు, నిజానపురం చందు, మేడి శంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధజలం ఉత్తమాటే

మొదటి పేజీ తరువాయి

త్రాగేనీటికి మినరల్.. ప్యూరీఫైడ్.. ఫ్రెష్ ..అంటూ ప్లాంట్ల నిర్వాహకులు పెట్టిన పేర్లు ఇవీ.. వినడానికి బాగున్నా.. రుచి చేస్తే మాత్రం పచ్చి అబద్ధమనే చెప్పక తప్పదు.. శుద్ధిచేసిన త్రాగునీరు పేరుతో కొందరు జిల్లాలో అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. గొంతు తడుపుకునేందుకు ఒక్కో కుటుంబం నెలకు రూ.వందల్లో వెచ్చిచ్చాల్సి వస్తోంది. విచ్చలవిడిగా వెలిసిన ప్లాంట్లపై అధికారుల నిఘా కరువైంది. బిఎస్ఐ స్టాండర్డ్ గుర్తింపు లేకుండానే ప్లాంట్ల నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని దనార్జనే ధ్యేయంగా ప్లాంట్స్ ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా బీభత్సమైన వర్షాలు కురిసాయి.. వర్షపు నీరు కాస్తా జలాశయాలలో కలుషితమయ్యాయి.. అవే నీటిని బోర్ల ద్వారా బయటకు తీసి శుద్ధి చేసే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కరీంనగర్‌లో నగరపాలక సంస్థ అయినా.. పల్లెల్లోనూ ఇదే ప్రక్రియ కొనసాగుతుంది. మినరల్ వాటర్ ప్లాంట్లు సైతం అనధికారికంగా బోర్లు వేసి నీటిని శుద్ధి చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. కానీ మినరల్ వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేయడానికి నిబంధనలు పాటించడం లేదు. అందుకు కావాల్సిన కెమికల్స్ నుంచి బాటిళ్లలోకి నింపే వరకు ఎటువంటి నియమాలు పాటించాలో కూడా తెలియకుండా వ్యాపారం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ప్రతి ఇంట్లో దగ్గు, జలుబు, కాళ్ల నొప్పులు, వాంతులు, విరోచనాలు వంటి ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడుతున్నారు. కోవిడ్ వ్యాప్తి కూడా పెరగడంతో ప్రజలు మరింత బెంబేలెత్తుతున్నారు.

**ఏం చేయాలి?:** మినరల్ వాటర్ తయారీకి ముందుగా బోరులోని నీటిని ట్యాంకులోకి నింపి క్లోరినేషన్ చేయాలి. తర్వాత శాండ్ ఫిల్టర్‌లో శుభ్రం చేయాలి.. కార్బన్ ఫిల్టర్స్ మైక్రాన్ ఫిల్టర్స్, మైక్రాన్స్ ఫిల్టర్స్‌లో శుభ్రం చేసి రివర్స్ ఆస్మాసిస్ చేయాలి. మినరల్స్‌ను జత చేసి ఓజోనైజేషన్ జరపాల్సి ఉంటుంది. ఆల్ట్రావైయోలెట్ రేడియేషన్ ద్వారా శుద్ధిచేసి నమూనాలు తీయాలి. మైక్రోబయాలజీ, కెమెస్ట్ ప్రయోగశాలలో నమూనాలను పరీక్షించాలి. ఆ తర్వాత క్యాన్లలోకి , బాటిళ్లలోకి తీసుకోవాలి.. కానీ మినరల్ ప్లాంట్ల యజమానులు ఎలాంటి నియమ నిబంధనలు పాటించడం లేదు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో వాట్‌ప్లాంట్‌లు చాలా వరకు అపరిశుభ్రంగా ఉండడమే కాకుండా ప్లాంట్లలో కనీస నిబంధనలు పాటించడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో అధికారులు లెక్కల ప్రకారం వాటర్ ప్లాంట్లు ఒక లెక్కయితే.. అనధికారికంగా లెక్కలకు మించి పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు వెలిశాయి. ఇలా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొత్తంగా ఉన్న అనధికార వాటర్‌ప్లాంట్లు బిఎస్ఐ ప్రమాణాలతో ఒక్క ప్లాంట్ కూడా నిర్వహించడం లేదు. మూడో నాలుగు అనుమతులు తీసుకున్నా నిబంధనలు పాటించడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం పట్టణాల్లోనే దాదాపు 1500 పైచిలుకు మినరల్ వాటర్



ప్లాంట్లు ఉన్నట్లు అనధికారిక సమాచారం.. ఇక గ్రామాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్ల విషయానికొస్తే సుమారు 2 వేల పైచిలుకే ఉన్నాయి.

**షరా 'మామూలే'నా?:** అధికారులు ప్లాంట్లపై తనిఖీలు చేసినపుడు అనేక వాటర్ ప్లాంట్లలో మోసాలు బహిర్గతమయ్యాయి. చాలా వరకు ప్లాంట్లను సీజ్ చేశారు. ఇటీవలే వేసవిలో ఓ దఫా వాటర్‌ప్లాంట్లపై దాడులు నిర్వహించి సీజ్ చేశారు. కొద్ది రోజులు కాగానే అవన్నీ షర 'మామూలు' గానే తెరుచుకున్నాయి. ఈ దాడుల్లో అధికారులు నీళ్లు నిల్వచేసే ట్యాంకులు పాకురుపట్టి ఉండడం, పైపులు, శుద్ధి చేసే యంత్రాలు దుమ్ము, దూళితో నిండిపోయి పారిశుద్ధ్యం అద్వాన్నంగా ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలు లేని వాటిని సీజ్ చేయడం.. కొన్ని రోజుల తర్వాత మళ్లీ స్టార్ట్ చేయడం షరా మామూలయ్యింది. ఇలాంటి సంధర్భంలో అధికారులు ఇలాంటి మినరల్ వాటర్‌ప్లాంట్లపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ప్లాంట్ల యజమానులు కనీస ప్రమాణాలు పాటించే పరిస్థితి లేదనేది స్పష్టమవుతోంది. ఇప్పటికే చాలా మంది డాక్టర్లు సరైన నీటిని తీసుకోకపోవడంతో కీళ్ల నొప్పులు, ఎముకలు అరిగి పోవడం అనారోగ్యానికి గురికావడం జరుగుతోందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాల కలెక్టర్లు మినరల్ వాటర్‌ప్లాంట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారు. ప్లాంట్ల నిర్వహణతో పాటు బాటిళ్లు, ప్యాకెట్లకు కూడా ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వాటర్ ప్యాకెట్లు, 20 లీటర్ల క్యాన్లపై కంపెనీల పేర్లు, ఫోన్ నెంబర్లు, తయారీ తేదీలు ముద్రించని సంస్థలు, అపరిశుద్ధమైన నీళ్లను అమ్ముతున్నారు. వాటర్‌ప్లాంట్లు అందించే నీటిలో కోలీఫామ్స్, ఫ్లోరైడ్, బ్యాక్టీరియా, సుడోమోనాస్, ఫంగే తదితరాలు ఉంటాయని ఆరోపణలు వస్తున్నాయి. వీటి ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశముంది. కొందరు నిర్వాహకులు అనధికారిక బోర్లు వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వాటర్‌ప్లాంట్లపై ప్రత్యేక దృష్టిసారిస్తే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడినవారవుతారు.!

# ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

- మంత్రి గంగుల కమలాకర్



గురువారం ఆర్అండ్‌బి అతిధి గృహ నిర్మాణ పనులను మేయర్ వై.సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ పురాతన ఆర్అండ్‌బి అతిధిగృహం శిథిలావస్థకు చేరుకున్నదని, 10 కోట్ల రూపాయలతో అత్యాధునిక టెక్నాలజీతో నూతనంగా ఆర్అండ్‌బి అతిధి గృహం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. దసరా కల్లా నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులో తేవాలని కాంట్రాక్టర్ మధుసూదన రాజుకు ఆదేశాలు జారీ చేశారు. పురాతన ఆర్అండ్‌బి అతిధి గృహ పాత భవనాన్ని కూల్చివేసి.. ఆ స్థలంలో అందమైన గార్డెనింగ్, పార్క్ నిర్మించాలని సూచించారు. మంత్రి గంగుల కమలాకర్ వెంట నగర మేయర్ వై.సునీల్‌రావు, మాజీ ఎంపిపి వాసాల రమేశ్, గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

# జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక



**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల్లో పాల్గొనేలా ప్రోత్సాహం అందించి నాణ్యమైన శిక్షణ అందించాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్‌లో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ పోటీలో పాఠశాలకు చెందిన ఎన్.సుశాంత్, బి.జ్ఞానేశ్వర్, 9వ తరగతి విద్యార్థులు వీరోచిత పోరాటంతో రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభను కనబరిచి త్వరలో బీహార్ రాష్ట్రంలో బోదాలో సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు నిర్వహించబడే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు శిక్షణనిచ్చిన కోచ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సై అభ్యర్థులకు ఉచిత వసతి

**- వందమందికి ఉచిత వసతి భోజనం**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఎస్సై ఉద్యోగా భర్తీ కోసం ఈనెల 7వ తేదీన నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచితంగా వసతి కల్పించాలని నిర్ణయించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రవాణశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న కార్తికేయ బాయ్స్ హాస్టల్ యజమాని ప్రశాంత్, ఎస్సై అభ్యర్థులు ఇప్పటికే పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు మంచిర్యాల, కుమురంభీం, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మూడు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాతో పాటు, జగిత్యాల జిల్లా నుంచి కూడా అభ్యర్థులు ఈనెల 6వ తేదీనే కరీంనగర్ కు చేరుకునే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎస్సై పరీక్ష రాసే అభ్యర్థులకు నిమిషం నిబంధన అమలు చేస్తున్న పరిస్థితిలో అభ్యర్థులు మందురోజే జిల్లాకు చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుడదన్న సదుద్దేశంతో తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కార్తికేయ(లక్కి) హాస్టలన నిర్వాహకుడు 6వ తేదీన రాత్రి వసతి భోజనం ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించాడు. అభ్యర్థులు ఇబ్బంది పడకూడదనిచ పేద విద్యార్థులు లాడ్జీల్లో ఉండడం ఆర్థికంగా ఇబ్బంది కావోద్దన్న ఉద్దేశంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తమ హాస్టల్ మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్నందున అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తన హాస్టల్లో 100మందికి ఉచితంగా అవకాశం ఇస్తానని తెలిపారు. ఉండేవారు హాల్ టికెట్లు చూపించాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని మాజీ మంత్రి,కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం పరామరి ్శంచారు. జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వేములవాడ సతీష్ కుమార్తె అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయనను ఓదార్చారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట మాజీ ఎంపిపి ధర రమేష్ బాబు,కాంగ్రెస్ నాయకులు చందా రాదా కిషన్,ప్రతాప రెడ్డి,గంగ రెడ్డి,భూమయ్య,నాగరాజు,వేణు,సుధాకర్ రెడ్డి లు ఉన్నారు.

# కరోనా నుండి ఎమ్మెల్యే కోలుకోవాలని 32 కిమీ పాదయాత్ర

## సుందరగిరి వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ గత రెండు రోజుల కిందట కరోనా బారిన పడిన నేపథ్యంలో చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం రోజున గాగిరెడ్డిపల్లి నుండి కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం వరకు దాదాపు 32 కిలోమీటర్ల దూరం పాదయాత్ర ద్వారా కాలినడకన వెళ్ళి స్వామి వారికి మొక్కులు చెల్లించి తమ నాయకుడు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కరోనా బారి నుండి త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు. సుందగిరి గ్రామంలోని వెంకన్న ఆలయంలో కూడా ఎంపిపి కొత్త వినీత, సింగిల్‌విండో చైర్మన్ రమణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు కరోనా నుండి ఎమ్మెల్యేకు త్వరగా విముక్తి కలగాలని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే అభిమానులు ఆయా స్థానిక ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు జరిపారు.




# సాయి ఆలయంలో డిఎస్‌వో ప్రత్యేక పూజలు

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** జగిత్యాల కృష్ణనగర్ లోని సాయి ఆలయంలో గురువారం జగిత్యాల జిల్లా పౌరసరాఫరాల శాఖ అధికారి కె.చందన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భగా ఆలయ అర్చకులు వేణు మాధవ చార్య,సంజయ్ వేద ఆశీర్వచనం గావించి శాలువా,ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.రాకేష్ కుమార్,ఆలయ ధర్మకర్తలు డా.సతీష్ కుమార్,నాగుల కిషన్ గౌడ్,ఎలుగందుల సత్యనారాయణ,మార కైలాసం,కళాశ్రీ గుండేటి రాజు,కిషన్ రావు,తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడే శక్తినివ్వాలి

- 9 నుంచి పార్లమెంట్ నియోజకవర్గంలో 125 కిమీల పాదయాత్ర
- ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి
- 8 ఏళ్లలో బిజెపి. టీఆర్ఎస్ ఇచ్చిన హామీల అమలు చేసిందేమిటి?
- మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల వైఫల్యాలపై పోరాడేందుకు ప్రజల నుంచి బలమైన శక్తినివ్వాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కోరారు. గురువారం కరీంనగర్‌లోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం చేసిన పోరాటం, దేశ సమైక్యతకు చేసిన త్యాగాలు, దేశాభివృద్ధికి చేసిన కృషి నేటి తరానికి తెలియజేయడమే లక్ష్యంగా పాదయాత్ర ఉద్దేశ్యమన్నారు. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకుని మన్మోహన్ సింగ్ పరిపాలన వరకు ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళికలతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దాని ఫలితమే ప్రపంచంలో 100 కంపెనీలకు దేశ పౌరులు సీఈవోలుగా ఉన్నారనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. 2014లో గ్లోబల్స్ ప్రచారం ద్వారా నరేంద్ర మోడీ హయాంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయాలను, చరిత్రను మరుగున పెడుతోందని ఆరోపించారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందన్నారు. ఈడీ, సిబిఐ, ఇతర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి అక్రమ కేసులు నమోదు చేసి నియంతృత్వ ధోరణితో ప్రశ్నించిన గొంతులను అణచివేస్తున్నారన్నారు. ప్రజల సమస్యను తెలుసుకుని ప్రజలతో మమేకమై వారికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మిడ్‌మానేరు. అప్పర్ మానేరు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర, కొండపోచమ్మ, గౌరవెల్లి భూ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఉందన్నారు. వేములవాడ రాజన్న గుడి అభివృద్ధికి యేడాదికి 100 కోట్లు ఇస్తామన్న కెసిఆర్ హామీ ఆరేళ్లు గడిచినా నెరవేరలేదన్నారు. కరీంనగర్‌లో 5 ఆగస్టు 2014లో కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ జిల్లాకు మెడికల్ కాలేజీ, కరీంనగర్‌ను లండన్,న్యూయార్క్ సిటీ చేస్తానని, ప్రజల కోసం చర్మం తీసుకుని చెప్పులు కుట్టిస్తా అన్న మాటలు ఏమయ్యాయయని ప్రశ్నించారు. స్థానిక ఎంపి బండి సంజయ్ హిందూ గాల్లు బొందు గాల్లు అనే సెంటిమెంట్‌పై గెలిచి కేవలం హైదరాబాద్‌లోని భాగ్యనగర్ టెంపుల్‌కే పరిమితమయ్యాడని, ఇక్కడి పార్లమెంట్ పరిధిలోని వేములవాడ, కొండగట్టు దేవాలయానికి కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. మాటల గారడీతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప కరీంనగర్ లోక్‌సభ అబివృద్ధికి ఏం చేశారో ప్రజల ముందు ఉంచాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసిన తనను ఆశీర్వదించాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడే శక్తినివ్వాలని, పాదయాత్రలో నాకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాగుల సత్యనారాయణ గౌడ్, తాజొద్దీన్, పులి ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

# రెండు కేజీల గంజాయి పట్టుకున్న ఎన్టీపీసీ పోలీసులు




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కలపల్లి గేట్ వద్ద ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి రెండు కేజీల గంజాయిని ఎన్టీపీసీ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గంజాయితో పట్టుబడ్డ కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల అభినవ్, ఎల్కలపల్లికి చెందిన కర్నూల్ సాల్మన్ రాజులను అరెస్ట్ చేసినట్లు తెలిపార ఉ. అయితే ఎల్కలపల్లి గేట్ ప్రాంతలో ఇద్దరు వ్యక్తుల చేతిలో నల్లని కవర్లతో అనుమానస్పదంగా తిరుగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎన్టీపీసీ ఎస్ఐలు జీవన్, కుమార్ అక్కడికి చేరుకొని వారిని పట్టుకొని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. రెండు కిలోల గంజాయిని 4వేల రూపాయలకు తీసుకు వచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఆర్ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీలోన లేబర్‌లకు అమ్మడానికి వెళ్తున్న వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. సమావేశంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, రామగుండం సిఐ కణతల లక్ష్మినారాయణ, ఎస్ఐలు జీవన్, కుమార్ ఉన్నారు.

# డిగ్రీ పరీక్షల్లో 23 మంది డిబార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటి పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షల్లో 23 మంది మాల్ ప్రాక్టీస్ పాల్పడి డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో డిగ్రీ సెకండ్ సెమిస్టర్‌లో 11గురు, 4వ సెమిస్టర్‌లో 12 మంది మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు వెల్లడించారు. వారందరినీ డిబార్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులను అడ్డుపెట్టుకొని తనపై రాజకీయంగా కుట్రలు


- ఉద్యోగాల పేరుతో వసూళ్లకు పాల్పడిన వారి పట్ల ఉపేక్షించేది లేదు
- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ప్రజలకు తనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులను అడ్డ పెట్టుకొని తనపై తప్పుడు ఆరోపణలతో రాజకీయ కుట్రలు చేస్తున్నారని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి వేలాది మంది టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఆర్ఎఫ్‌సిఎల్ గేట్ వద్ద జరిగే బహిరంగ చర్చకు బయలు దేరుతున్న సమయంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ పోలీసులతో కలిసి అక్కడికి చేరుకొని ఎమ్మెల్యేను అడ్డుకొని, గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులను అడ్డ పెట్టుకొని ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు తనపై చేస్తున్న నేపథ్యంలో నివృత్తికై ఆర్ఎఫ్‌సిఎల్ ఎదుట బహిరంగ చర్చకు సిద్ధమయ్యామని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట వసూళ్లకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, వారిపై కఠినంగా వ్యవహరిస్తాని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగ కుంభ కోణంలో తనపై వచ్చిన అభియోగాలు పూర్తిగా నిరాధారమని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఎవరి నుంచి తాను డబ్బులు వసూలు చేయలేదని, ఒక సామాన్య కుటుంబ నుంచి వచ్చిన తనకు పేద కష్టాలు తెలుసునని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా తాను అండగా ఉంటానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు నుంచే ప్రజా సేవలో నిమగ్నమయ్యానని, ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేశానని అన్నారు. బాధితులకు న్యాయం చేసేందుకు 18 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేసి, ప్రత్యేక ఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్, పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నాయకులున్నారు.

# ఖాతాదారుల సేవలే ముఖ్య లక్ష్యం

- 22 సంవత్సరాలలో 6.50 లక్షల ఖాతాదాలు
- రాష్ట్రంలో23 బ్రాంచిలు, అదనంగా 9 బ్రాంచిలకు అనుమతులు
- బ్యాంక్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త;** ఖాతాదారుల సేవలే ముఖ్య లక్ష్యం గా జగిత్యాల గాయత్రి కో అపరేటివ్ బ్యాంక్ పని చేస్తుందని బ్యాంక్ ముఖ్య కర్యానిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి బ్యాంక్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాలలో గాయత్రి బ్యాంక్‌ను 2000 సంవత్సరంలో ప్రారంబించి మల్టి స్టేట్ అపరేటివ్ బ్యాంక్ గా అనుమతి పోంది తెలంగాణ , అంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సేవలందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 23 శాఖలతో ఖాతాదారులకు సేవలందిస్తున్నామని, ఈ అర్థిక సంవత్సరంలో మరో 9 బ్రాంచీల ఏర్పాటుకు భారతీయరిజర్వ్ బ్యాంక్ అనుమతులు ఇచ్చారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 32 శాఖలతో ఖాతాదారులకు సేవలు అందిచడానికి సిద్దంగా ఉన్నామన్నారు. నూతనంగా 9 బ్రాంచిలను 1, జగిత్యాలలో రెండవ బ్రాంచ్ కరీంనగర్ రోడ్డు లోగల అర్‌టిసి డిఫో అవరణలో, 2,కరీంనగర్‌లో రెండవ బ్రాంచ్, 3,పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో , 4, వరంగల్‌లో, 5,హైద్రాబాద్ లోని కోఠి, 6,బంజారహిల్స్, 7,జూబ్లీహిల్స్, 8, ఎల్ బి నగర్, 9, విద్యానగర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్యాంక్‌లో ఇప్పటి వరకు రూలు 1206 కోట్ల డిపాజిట్లు, రూలు 841 కోట్ల రుణనిలువకలిగి 2047కోట్ల వ్యాపారాన్ని కలిగా 6.50 లక్షల మంది ఖాతాదారులను కలిగిఉన్నామన్నారు. సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటు రాష్ట్రంలోని సహకారఅర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ప్రప్రథమంగా పూర్తిస్థాయిలో మొబైల్ బ్యాకింగ్ ఐఎంపిఎస్ సేవలనుఅన్‌లైన్ సౌకర్యాంసేవలు అందిస్తూన్నామన్నారు.బ్యాంకింగ్ కరస్పాండెంట్ సేవలను బ్యాంక్‌లో ప్రారంబించామని అన్ని శాఖల కింద 338 బ్యాంకంగ్ కరస్పాండెంట్‌లను నియమించి అన్‌లైన్ సేవలుఅందిస్తున్నామన్నారు. అలాగేబ్యాంక్ సేవలనువివిద పట్టణాలకు విస్తరించుటకు కృషి చేస్తామని పేర్నొరు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌లు ప్రవీణ్, తిరుపతిలు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే విజయం సాధ్యం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త** పటిష్టమైన ప్రణాళికతో సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో చదివితే లక్ష్యం చేరుకోవచ్చని డాక్టర్ శరత్ నాయక్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శాతవాహన విశ్వవిద్యాలయంలో గురువారం సైన్స్‌కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ అవగాహన సదస్సులో సివిల్స్ 2022 ఫలితాల్లో 374 ర్యాంకు సాధించిన జగిత్యాల జిల్లా వాసి శరత్ నాయక్ పాల్గొని విధ్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధ్యార్థులు, సివిల్స్ సర్వీసెస్‌కు సంబంధించి ఎలా ప్రణాళిలు చేసుకోవాలనే విషయంపై సలహాలు, సూచనలు అందించారు. నిరంతర కృషి వల్లే సివిల్ సర్వీస్ పరీక్షల్లో మొదటిసారే విజయం సాధ్యమయ్యిందని తెలిపారు. విధ్యార్థులు వారిలో ఉన్న ప్రతిభను నమ్ముకుని ప్రణాళికలు సిద్ధం చేసుకుని కృషి చేస్తే లక్ష్యం సాధించవచ్చని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ కుమార్, యూనివర్సిటీ లైబ్రేరియన్ రతన్ జ్యోతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి, కళాశాల ప్రిన్సిపాల్ జయంతి, విజయ్, ప్రకాశ్, మనోహర్, విధ్యార్థులు తదితరులున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి సీఎం భరోసా

- మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ భరోసా కల్పిస్తున్నారని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు.తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ 2 కార్యవర్గ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించిన చైర్ పర సన్ భోగ శ్రావణి ప్రవీణ్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరబుజ రవీంధర్, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యాక్షులు రామ స్వామి, కిషన్, కోశాధికారి గంప రాములు, అసోసియేట్ అధ్యక్షులు బాల మురళి కృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేశ్వర్ రావు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలోనే సామాన్యులకు సమ న్యాయం

**-వేములవాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆదిశ్రీనివాస్**

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన అధికార పార్టీ కార్యకర్తలు**

కోనరావుపేట,(ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సమ న్యాయం జరుగుతుందని వేములవాడ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి(కొలనూర్)కు చెందిన 60 మంది అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉప్పుతో సహా 9 రకాల సరుకులను పేద ప్రజల కోసం పంపిణీ చేయగా, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు పని కల్పించి, వేతనాలు అందించిన ఘనత కేవలం సోనియాదేనన్నారు. అధికార పార్టీ టీఆర్ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభం అయిందని, రాజన్న గొల్లపల్లి స్ఫూర్తి వేములవాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎనిమిదేళ్ల టీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, నాయకులు వీరవేణి తిరుపతి, ఐదరి శ్రీనివాస్, ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రవిగౌడ్**

కోనరావుపేట,(ప్రభాతవార్త)

హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు.



గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు సరైనా వసతులు కల్పించడం లేదని, దానితో పాటు భోజనం కూడా సరిగ్గా పెట్టడంలేదని దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థులకు మెరుగైనా సేవలందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడత మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్‌లను తనిఖీ చేస్తామన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తమ సంఘం ద్వారా పోరాంట చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఇల్లందుల ప్రకాష్, నరేష్, పోతర్ల వంశీ, గణేష్, నీరజ్, నవీన్, కృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

కోనరావుపేట,(ప్రభాతవార్త)

పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమని సర్పంచ్ గోపు పర్శరాములు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన గంటలోపే బిడ్డలకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుత ందన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్‌లు తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు, గర్భిణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండ రవి, అంగన్‌వాడీ టీచర్లు షీలా, మంగ, సంతోష, చంద్రకళ, టీఆర్ఎస్ నాయకులు సుంక భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

కోనరావుపేట,(ప్రభాతవార్త)

కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రానికి



ఫ్యాన్ వితరణ చేసినట్లు అంగన్‌వాడీ టీచర్ షీలా తెలిపారు. కేంద్రంలో ఫ్యాన్ లేక చిన్నారులు ఇబ్బందులు పడుతుంటే కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య కేంద్రానికి ఫ్యాన్ అందజేశారు. ఫ్యాన్ అందజేసినందుకు అంగన్‌వాడీ టీచర్ షీలతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న అరెస్టు

సుల్తానాబాద్, (ప్రభాతవార్త):

రామగుండం ఎరువుల కర్మాగారం వద్దకు వెళ్తున్న తీన్మార్ మల్లన్నను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి వద్ద తీన్మార్ మల్లన్నతో పాటు ఆయన అనుచరులను సుల్తానాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రామగుండం వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులతో మల్లన్న వాగ్వాదానకు దిగారు. ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని, పోలీసులచే అక్రమ అరెస్టులు చేయిస్తుందని ఆరోపించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో సీఐలు ఇంద్రాసేనారెడ్డి, ప్రదీప్‌కుమార్, అనిల్‌కుమార్, ఎస్సైలు ఉపేందర్, వినీత, లక్ష్మణ్, మహేందర్‌లతో పాటు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

కమాన్‌పూర్, (ప్రభాతవార్త).

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని సర్పంచ్ నీలం సరిత అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని 2, 3, 4, 5, 6, దాసరి పల్లె, సిద్ధిపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రజిత, సర్పంచ్ నీలం సరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అప్పుడే పుట్టి పసి కందు తల్లి ముర్రు పాలు పట్టించాలని, తద్వారా అనేక పోషక విలువలు లభిస్తాయని చెప్పారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. దీంతో తల్లి నుంచి పిల్లలకు కావాల్సి నన్ని పాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్, ఎఎన్ఎం, ఆశాలు, భాగ్య, జయసుధ, కుమారీ, సరోజన, మణి లక్ష్మి ఉన్నారు.



## తెరాసా ప్రజాప్రతినిధుల, నాయకుల పరామర్శ

ముత్తారం, (ప్రభాతవార్త).

గోదావరిఖని వన్‌టౌన్ రెండవ సిఐ రాజ్‌కుమార్ గౌడ్ తండ్రి సట్ల



కొమురయ్య ఇటీవల మృతి చెందగా గురువారం మహబూబాబాద్ జిల్లా గుడూరు మండలం భూపతి పేట గ్రామంలో గురువారం జరిగిన దశ దినకర్మలో తెరాసా ముత్తారం మండల ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిఐ రాజ్‌కుమార్ గౌడ్‌ను ఈ సందర్భంగా వారు పరామ ర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్‌లు మహేందర్, సంపత్ రావు, సతీష్, అడవి శ్రీరాంపూర్ టిఆర్ఎస్ నాయకులు గట్టు రమేష్ తదితరులున్నారు.

## విధుల్లో చేరిన తహశీల్దార్

చందుర్తి, (ప్రభాతవార్త).

చందుర్తి తహశీల్దార్‌గా బదిలీపై వచ్చిన మజీద్ గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన నరేష్‌ను బోయిన పల్లికి బదిలీ చేయగా, అక్కడ పని చేస్తున్న మజీద్‌ను చందుర్తికి బదిలీ చేశారు. భూసే కరణ పనుల్లో భాగంగా నెల రోజుల పాటు మళ్లీ బోయినపల్లి మజీద్‌ను పంపగా అక్కడ పనులు పూర్తి కావడంతో తిరిగి యథావిధిగా చందుర్తికి వచ్చారు. దీంతో గురువారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా గోపాల్ వ్యవహరించారు. గోపాల్ నుంచి మజీద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, (ప్రభాతవార్త).

కమాన్‌పూర్‌కు చెందిన శ్రీ లక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్



ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 11,500 రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూపల్లి రాజయ్య గురువారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీ లక్ష్మికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శవ్వ శంకరయ్య, గ్రామ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, కుక్క రవి, ఎం.రాజేశం, ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కుషన్ రవి, యూసుఫ్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన ఉడుత సమ్మయ్య



ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తమ ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకున్న యూప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి బాధిత కుటుంబానికి 5వేల రూపాయల విలువ గల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను గురువారం ఆయన ప్రతినిధులు బాధిత కుటుంబానికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మ్యాకల సమ్మిరెడ్డి, వార్డు సభ్యులు మర్రి స్వామి, దాసారపు మల్లయ్య, సమ్మయ్య, స్వామి, దాసారపు లోకేష్, అమృత ప్రభాకర్, కుమారస్వామి, రాకేష్, కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజారం ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం వద్ద బుధవారం రాత్రి బస్సు లారీ ఢీకొన్న ప్రమాదంలో ప్రయాణికురాలు సామనపల్లి ముత్తవ్వ(65) ఇది వరకే మృతి చెందగా, బస్సు డ్రైవర్ డిటి కృష్ణను కరీంనగర్ ప్రతిమ హాస్పటల్‌కి తరలించగా ఆయన గురువారం తెల్లవారు జామున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు. కాగా ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌తో పాటు క్లీనర్ స్వల్ప గాయాలు కాగా, బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 35 మంది గాయపడగా వారందరూ చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## సేవలకు సర్పంచ్‌కి దక్కిన అరుదైన గౌరవం

### - సర్పంచ్ రామగిరి లావణ్యను సన్మానించిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు

ముత్తారం, ప్రభాతవార్త.

చిన్న వయస్సులోనే సర్పంచ్‌గా గెలిచి, అనేక సేవా కార్యక్రమాలు, 500 మందికి పైగా భారత స్వాతంత్ర సమరయోధుల జయంతులు, వర్ధంతులు



నిర్వహించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్యకు అరుదైన గౌరవం దక్కింది. గత కొంత కాలంగా ఆమె చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రామలు, స్వాతంత్ర సమరయోధుల వర్ధంతి, జయంతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో ఆమెను మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఘనంగా సన్మానించారు. చిన్న వయస్సులో సర్పంచ్‌గా గెలవడమే కాకుండా, సేవా కార్యక్రమాలు, స్వాతంత్ర సమరయోధుల గురించి తెలియజేస్తూ వారి జయంతి, వర్ధంతులు నిర్వహించడం పట్ల ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్ రవి కుమార్, మహావీర్, అఫ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామగిరి లావణ్య మాట్లాడుతూ తనకు ఈ గౌరవం దక్కడంకు సహకరించిన గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరిఖని వన్‌టౌన్ రెండవ సిఐ రాజ్‌కుమార్ గౌడ్‌కు ముత్తారం కాంగ్రెస్ నేతల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

గోదావరిఖని వన్‌టౌన్ రెండవ సిఐ రాజ్‌కుమార్ గౌడ్‌ను ముత్తారం



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు గురువారం పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా గుడూరు మండలం భూపతి పేట గ్రామంలో నివాసముండే సిఐ రాజ్‌కుమార్ గౌడ్ తండ్రి మాజీ సర్పంచ్, రిటైర్డు ఇరిగేషన్ శాఖ వర్క్‌ఇన్‌స్పెక్టర్ సట్ల కొమురయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సట్ల కొమురయ్య గౌడ్ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించి సిఐ రాజ్‌కుమార్ గౌడ్, ఆయన కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు లక్కం ప్రభాకర్, తోడేటి శశి కుమార్, దాసరి చంద్రమౌళి గౌడ్, తాళ్లపల్లి విష్ణు గౌడ్, చెలుకల జితేందర్ యాదవ్, భయ్యా పరమేష్, పైడాకుల సంపత్ తదితరులున్నారు.

## 11వ రోజుకు చేరిన వీఆర్ఎల నిరవధిక సమ్మె

### - అంబేద్కర్ విగ్రహానికి వినతి

ముత్తారం, ప్రభాతవార్త.

హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల వీఆర్ఎల నిరవధిక సమ్మె గురువారం 11వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వీఆర్ఎలు పూలమాలలు వేసి, వినతి పత్రాన్ని సమర్పించి ప్రభుత్వం హామీలను నెరవేర్చాలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఎల అధ్యక్షుడు ముసుకుల శివ కుమార్ మాట్లాడుతూ హామీలు అ మలు చేసే వరకు సమ్మె విరమించేది లేదని తెగేసి చెప్పారు. కాగా సమ్మె శిబిరాన్ని జూనియర్ సహాయకుడు మదన్ మోహన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఊదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, కోషాధికారి గుజ్జుల శ్రీధర్, కో కన్వీనర్ అంజయ్య, మండల వీఆర్ఎలందరూ ఉన్నారు.




## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో హరితహారం కింద ఇంటికి ఐదేసి మొక్కల చొప్పున గురువారం



సర్పంచ్ సముద్రాల రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడకు ఎంతో దోహద పడుతాయని, మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా తీసుకొని చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, పంచాయతీ సెక్రటరీ బుద్ధార్థి నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాలలో అర్ధరాత్రి దొంగల స్వైర విహారం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో మళ్లీ దొంగల బెడద మొదలైంది. ఈ మధ్య చోటు చేసుకున్న సంఘటనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి ఆగంతకులు స్వైర విహారం చేస్తూ, అందిన కాడికి దోచుకొని వెళ్తున్నారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. తాజాగా మల్యాల మార్కండేయ గుడి వెనకాల ఓ ఇంటిలో బైక్ చోరికిగురి కావడం, ఇదే వీధిలో కొందరి ఇళ్ళలో వేసి గేట్లు తెల్లారే సరికి తెరిచి ఉండడం ఆందోళనకు గురిచేస్తుంది. అంతేకాకుండా అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఓ కారు ఎస్‌సి కాలనీలో ప్రత్యక్షం కావడం, కారణం వదిలీ పెట్టిన సంఘటన కూడా చర్చ నియాంశమైంది. దానికి తోడు ముత్యంపేట గ్రామానికి చెందిన ఓ యువకుడి ఇటీవల కొత్తగా కొన్న షైన్ వెహికల్ కూడా అపహరణకు గురి కావడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ మేరకు తన స్నేహితుడి బైక్ తన ఇంట్లో ఉండగా ఉదయాన్నే చూసేసరికి మాయం అయిందని సతీష్ అనే వ్యక్తి గురువారం మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము మధ్యన గంజాయి మత్తులో అనేక మంది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇందులో భాగంగానే ఈ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికుల నుండి విమర్శలు కూడా వస్తున్నాయి. పోలీసులు పెట్రోలింగ్ కఠినంగా నిర్వహించి అసాంఘిక శక్తులపై నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల నిరావధిక సమ్మె నేటికి 11 రోజులుగా కొనసాగుతున్నది. దాతల సహాయంతో వంట వార్పుతో నిరసన తెలుపుతూ వీఆర్ఏల సంఘం ఆధ్వ



ర్యంలో గురువారం ర్యాలీగా వెళ్ళి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సంఘం సభ్యులు మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ వీఆర్ఏలకు అధికారంగా ప్రకటించిన మాటను నిలబెట్టుకోవాలని గురువారం ఓదెల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజే శామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి మండల అధ్యక్షులు వెలిసేని మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షులు ఉప్పుల రాజ్‌కుమార్, ఎస్. భాస్కర్, కోశాధికారి రాపల్లి శ్రీనివాస్, పోతుల స్వామి, అన్వర్, రవీందర్, సురేందర్, సృజన, రాములు, సారయ్య, శ్యామల, అనిత, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహాలకు నివాళులు అర్పించిన గెల్లు శ్రీనివాస్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడ్డి వైకుంఠం బుధవారం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు భానమ్మ గురువారం మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న టిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్, జమ్మికుంట జడ్‌పిటిసి శ్యామ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డిలు మృతి చెందిన తీరును తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త





మాట్లాడుతున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, పాల్గొన్న అంగన్‌వాడీలు

# కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాలు ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘం నాయకురాఉల కాటిపెల్లి సునీతారెడ్డి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని, బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనదని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, సునీతారెడ్డి, సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, పంచాయి కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్లు రమణ, మంజుల, పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



నరసింహకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

## నేరడిగొండకు చేరుకున్న నరసింహా పాదయాత్ర

**నేరడిగొండ, ప్రభాతవార్త**

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు నరసింహా అనే మోడీ వీరాభిమాని పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర ఈనెల 17వ తేదీన ప్రారంభమైంది. గురువారం ఈపాదయాత్ర నేరడిగొండ మండల కేంద్రానికి చేరుకుంది. ఈసందర్భంగా ఆయనకు భారతీయ జనతా పార్టీ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న శ్యామ్ నాయక్

## వివాహా వేడుకల్లో పాల్గొన్న అజ్మీరా శ్యామ్ నాయక్

**ఉట్నూర్, ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాగర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ సోదరుడు డాక్టర్ ప్రశాంత్ వివాహా మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షుడు అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు, ఉట్నూర్ మండల టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## పుస్తకాలు అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

మండలంలోని లాల్‌గూడ, లక్ష్మీపూర్, సోనాపూర్ ప్రైమరీ విద్యార్థులకు గురువారం లాల్‌గడ పాఠశాలలో తలమడుగు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి రూ.10వేల విలువ గల నోట్‌బుక్స్ ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేయడం నా మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇక ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని స్వామిని బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొడసం రాధా, మనోహర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్, సామాజిక సంఘ సంస్కర్త నెతుల గంగన్న, ప్రధానోపాధ్యాయులు శేంకార్, ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వీఆర్‌ఏల చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ సమ్మె 11వ రోజు చేరుకుంది. గురువారం వీఆర్‌ఏలు అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి వారి గోడు విల్లబోసుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మెను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు పాల్గొన్నారు.






## డీఎస్‌పీ మండల అధ్యక్షుడు సంఘీభావం

**సిరికొండ, ప్రభాతవార్త**

తమ డిమాండ్‌లను పరిష్కరించాలంటూ మండలంలోని వీఆర్‌ఏలు చేపట్టిన దీక్ష కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం వీఆర్‌ఏల దీక్షకు డీఎస్‌పీ మండల అధ్యక్షుడు రాజు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతున్న కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గురుమూర్తి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుకు మరమ్మతులు

**సిరికొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొండాపూర్ అప్రోచ్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకుపోయింది. ఈవిషయాన్ని మండల టీఆర్ఎస్ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే గురువారం రోడ్డు మరమ్మతులు చేయించారు. ఈ పనులను మండల టీఆర్ఎస్ నాయకులు దగ్గరుండి చేయించారు.

## వివాహా వేడుకలకు హాజరైన మర్సకోల తిరుపతి

**ఉట్నూర్, ప్రభాతవార్త**

మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన గోయ్య రాజేశ్వర్ కుమారుడు వంశీ, ఇదే గ్రామానికి చెందిన సిద్ధుల బక్కన్న కూతురు వర్షిని వివాహా వేడుక లక్కారంలో జరిగింది. ఈ వివాహా వేడుకలకు మర్సకోల తిరుపతి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో మాజీ సర్పంచ్ పిట్ల భూమన్న, వైట్ యూత్ అధ్యక్షులు సాజిద్, సాయికుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న వీఆర్ఏల దీక్షలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వీఆర్ఏల నిరాహార దీక్ష కొనసాగుతుంది. 11వ రోజైన గురువారం ఆయా మండలాల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా తమకు పే స్కేల్ అమలు చేస్తామని చెప్పి నెలలు గడస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. వీఆర్ఏలకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే దాకా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్ఏలకు భైంసాలో బీజేపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**లక్షణచందా, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల జేఏసి పిలుపు మేరకు 25వ తేదీ నుండి వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. వీఆర్ఏలు 11 రోజులుగా దర్నా నిర్వహిస్తున్నారు. ఈ రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ముధోల్, ప్రభాతవార్త**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ముథోల్‌లో వీఆర్ఏలు ర్యాలీగా వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేసి నిరసనలో పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. వీఆర్ఏల సమ్మెలకు సర్పంచ్‌తో పాటు మాజి సర్పంచ్ అనిల్, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు రమేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరత్, ముధోల్ వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు, ఉపాధ్యాక్షుడు గంగాధర్, వీఆర్ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మ మిత్ర, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

# ఇంటర్మీడియెట్ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముధోల్,ప్రభాతవార్త**



తరగతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

మాసర మండల కేంద్రంలో గురువారం ఎస్‌డబ్ల్యూ ఆర్‌జేసి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం తరగతులను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి,బిసి మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అమ్మవారి క్షేత్రంలో ఇంటర్మీడియెట్ విద్యను ప్రారంభించిన ఘనగ తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపిపి సునిత, ఎంపిపి సునిత, వైస్ ఎంపిపి నర్సింగ్ రావు, జడ్పిటిసి వసంత రమేష్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మాజీ చైర్మన్ లోకం రామారావు, మాజీ మండల అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మృతిచెందిన గంగాధర్

**కుభీర్,ప్రభాతవార్త**

కుభీర్ మండలంలోని హల్దాగ్రామానికి చెందిన మారెరావు గంగాధర్ (55) అను వ్యక్తి గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ యం.డి షరీఫ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు ఉదయం సుమారుగా 8 గంటల సమయంలో అప్పుల బాధ పడలేక జీవితంపై విరక్తి చెంది హల్దా గ్రామ శివారులో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడికి గత ఏడాది నుండి అప్పులు ఎక్కువగా అయ్యాయని అదే విధంగా రోజు ఇంట్లో చెప్పేవాడు. ఇంటి నుండి చేనుకు వెళ్తానని చెప్పి నేను మరలా వస్తానని చెప్పి వెళ్లాడు. ఎంతసేపైనా రాకపోయే సరికి అతని భార్య వెళ్లి చూసే సరికి కింద పడి ఉండడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయాడని వైద్యుడు ధృవీకరించారు. మృతుడి యొక్క భార్య అయిన మారెరావు వందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ యం.డి షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నిర్మల్ వార్త

## 6న డివిజన్ స్థాయి గౌడ సదస్సు

**ముధోల్,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముధోల్‌లోని డిలక్స్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 6న డివిజన్ స్థాయి గౌడ సదస్సు నిర్వహిస్తున్నట్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల అంజయ్యగౌడ్,ఎంపిటిసి సరళ శ్రీనివాస్, గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సదస్సుకు మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్‌తోఆపటు రాష్ట్ర గౌడ్ సంఘం నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సదస్సులో గౌడ కులస్తుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్‌లోని గౌడ కులస్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కార్యాలయాన్ని శుభ్రం చేసిన తహసీల్దార్ సిబ్బంది

**ముధోల్,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం రోజున తహసీల్దార్ శ్యాంసుందర్‌తో పాటు సిబ్బంది శుభ్రం చేసుకున్నారు. గత 11 రోజుల నుండి వీఆర్ఏలు సమ్మెబాట పట్టడంతో పాటు వీఆర్ఓలను ఇతర శాఖలో సర్దుబాటు చేయడంతో కార్యాలయ పనులు నిర్వహించడానికి ఇబ్బంది కలుగుతుంది. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల్లో సగం మంది అనారోగ్యం బారిన పడడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. తహసీల్దార్‌తో పాటు సిబ్బంది చేతిలో చీపురు పట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యాలయం పనులతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా అధికారులకు సహాయకరంగా ఉండేవారు. ప్రజలకు అధికారుకలు అనుసంధాన కర్తగా కూడా వ్యవహరించే వారు, సమ్మెతో పాటు ఇతర శాఖల్లో సర్దుబాటు చేయడం వల్ల రెవెన్యూ పనులపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలు సైతం పేర్కొంటున్నారు. అదే విధంగా సిబ్బంది అందుబాటోకి లేకపోడం వల్ల అధికారులపై పని భారం పడుతుంది. వీఆర్ఏల సమ్మె కొలిక్కి వచ్చే వరకు కార్యక్రమంలో సమస్యలు తప్పేలా లేవని స్థానికులు అన్నారు.




## విద్యుత్ తీగలు తగిలి రెండు బర్రెలు మృతి

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి చెందిన గడ్చంద పెద్ద సాయన్నకు చెందిన రెండు బర్రెలు విద్యుత్‌తీగలు తగిలి చచిపోయినట్లు బాధితుడు తెలిపారు. మేత మేస్తున్న సమయంలో 11 కేవి విద్యుత్ తీగల సపోర్టు వైరు తగిలి మృతిచెందినట్లు ఆయన తెలిపాడు. మృతిచెందిన బర్రెల విలువ సుమారు 1లక్ష10 వేలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.



మంచిర్యాల వార్త

# అభిమాన నాయకునికి వెల్లువెత్తిన అభినందనలు





**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్‌శంకర్ జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 600 మంది రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాయల్ శంకర్ అభిమానులతో చాలాసేపు మాట్లాడారు. పెండల్‌వాడ ఉప సర్పంచ్ ఏకంగా తన ఛాతిపై పాయల్ శంకర్ అన్న ఎమ్మెల్యే అని పచ్చ బొట్టు వేయించుకొని తన అభిమానాన్ని చాటుకున్నాడు. అలాగే తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాయకులు, కుల సంఘాల నాయకులు బుక్స్, పెన్నులు అందజేశారు.



# పంటల నమోదు కార్యక్రమం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని ఉండం గ్రామ శివారంలో గురువారం మండల వ్యవసాయాధికారి మహేందర్, వ్యవసాయ విస్తీర్ణాధికారి సౌజన్యలు పంటల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మండలంలోని 7క్లస్టర్‌లో కూడా నమోదు చేశారు. రైతులందరూ ఏఈఓ సహకారంతో పంట నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే పంటలను కనుక సక్రమంగా చేసుక్నుట్లయితే పంటల అమ్మకం అప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద శిబిరం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో ఉచిత ఆయుర్వేదం శిబిరాన్ని డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కాళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, అర్షమొలలు, నిద్రలేని, దగ్గు, దమ్ము, జ్వరం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచిత ఆయుర్వే ఔషదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్‌రావు, ఎంపీడీఓ రమాకాంత్, పంచాయతీ సెక్రటరీ వాణి, ఆయుర్వేద సిబ్బంది పాల్గొన్నారు.




# వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల కమిటి ఎన్నిక



**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కాగజ్‌నగర్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి కిషన్‌రావు ప్రకటించారు. స్థానిక పార్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండల కమిటి అధ్యక్షుడిగా కోట సందీప్, ప్రధాన కార్యదర్శిగా పి.నాగన్న, కోశాధికారిగా సయ్యద్ అజ్గర్, ఉపాధ్యాక్షులుగా మంతెన కిరణ్; జాయింట్ సెక్రటరిగా సిలుముల అభిషేక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పెద్దపల్లి కిషన్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగ నూతన పదాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, గడప గడపకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని తీసుకెళ్లాలని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలకు తిరిగి అమలు చేయడానికి పార్టీ అధినేత్రి షర్మిల ప్రజల ముందుకు వచ్చారని అన్నారు. సంక్షేమం, సమానత్వం, స్వయం సమృద్ధి కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి ప్రజలు మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- ఆదివాసి సంఘాల పిలుపు**

జైనూర్,ప్రభాతవార్త

ఈనెల 9న వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో నిర్వహించే ప్రపంచ ఆదివాసిల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివారి నాయకులు కోరారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో 9 తెగలకు చెందిన ఆదివాసి నాయకులు సమావేశమయ్యారు. జైనూర్, సిర్పూర్(యు) లింగాపూర్ మండల 9 తెగల ఆదివాసిలతో అన్ని సంఘాల ఆధ్వర్యంలో జైనూర్ మార్కెట్ కమిటి ఆవరణలో ప్రపంచ ఆదివాసిల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిగూడెం నుండి ఆదివాసులు తరలి రావాని, ఆదివాసులకు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుమ్రం భీం జిల్లా గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు



మెస్రం మోతిరాంలు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసిల దినోత్సవం సందర్భంగా మూడు మండలాల ఆదివాసిల ఆధ్వర్యంలో ఆదివాసుల దినోత్సవం ఘనంగానిర్వహంచడానికి ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ముందుండి ప్రచారం నిర్వహించేందుకు కృషిచేయాలని వారు కోరారు. జాతి అస్థిత్వం,మనుగడకోసం ఆదివాసులు ఐక్యంకావాలని , జాతి ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కుమ్రం భీం జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, శాసన సభ్యులు ఆత్రం సక్కు, ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావులను ఆహ్వానిస్తామని వారు స్పష్టం చేశ్వారు. ఈ కార్యక్రమంలో జిల్లా తుడుందెబ్బ ఉపాధ్యాక్షుడు ఆత్రం శేషు నారాయణ, వైస్ ఎంపిపిఇ ఆత్రం ప్రకాష్, టీఆర్ఎస్‌పార్టీ లింగాపూర్ మండల అధ్యక్షుడు ఆత్రం అనిల్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావు ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కుమ్రం భగవంత్‌రావు, సర్పంచ్‌లు మెస్రతం రాహుల్, నాగోరావు, అంబాజిరావు, విద్యార్థి సంఘం నాయకులు ఉయక చందన్‌షావు, దుందేరావు, మారు, తదితరులు ఉన్నారు.

# పంటను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి రామకృష్ణ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని మోసం, ఆరెగూడ,జంబుగ గ్రామాల్లో రైతులు పండిస్తున్న పత్తి, వరి పొలాలను గురువారం కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతులు డీఏపికి బదులుగా బీఎస్‌బిని ఉపయోగించిన భూమిలో నిల్వ ఉన్న భాస్వరంని బయటకు ఎలా వస్తుందో అని దానిపై రైతులకు వివరించారు. రైతులు డీఏపిని మళ్లీ మళ్లీ వేయడం వల్ల ఎక్కువ అయిన భాస్వరం భూమిలో లభ్యం కాని రూపంలో మాతుందని తెలిపారు. నారు వరి శుద్ధి చేసే విధానం గురించి రైతులకు తెలిపారు. 1 కిలో గ్రామ్ కల్చర్ పొడి 10 లీటర్ల నీటిలో బాగా కలిపి ద్రావనం తయారు చేసి నారు వ్రేళ్లని ముంచి అరగంట తరువాత నాటాలని, అలాగే దుక్కిలో 2 లేదా 3 కిలోల కల్చర్ పొడిని 100 కిలోల బాగా మాగిన పశువుల ఎరువులో కలిపి ఆఖరి దుక్కిలో తేమ ఉన్నప్పుడు వేయాలని సూచించారు. పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు ఇమియాక్లోప్రిడ్ అనే మందును 0.4మి.లీలు మరియు నీటిలో కరిగే 19:19:10 ఎరువును 10 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా ఇప్పటి వరకు పీఎం కిసాన్ కోసం ఈ-కేవైసి చేసుకోని రైతులు మంలంలో 2620 మంది ఉన్నారని సమీపంలోని మీసేవా లేదా సర్వీస్ సెంటర్‌కి వెళ్లి తప్పకుండా ఈ- కేవైసి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శైలేష్, రోహిణి, సర్పంచ్ పురుషోత్తం, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువతిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

మంచిర్యాల,ప్రభాతవార్త

మంచిర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక యువతి గంజాయి రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాలలో టాస్క్‌ఫోర్స్ ఎన్స్‌పెక్టర్ ఆకుల అశోక్, టాస్క్‌ఫోర్స్ సీఐ ఆది మధుసూదన్ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా ఒక యువతి అనుమానస్పదంగా కనిపించడంతో తన వద్ద ఉన్న బ్యాగ్‌ని తనిఖీ చేయగా అందులో సుమారు 4 కిలోల గంజాయి లభించింది. అనంతరం ఆమెను విచారించగా అతని పేరు పూజ అకాష్ ఇట్కల్ భర్త ఆకాష్ ఇట్కల్ 26 సంవత్సరాలు కూలి, పేపర్ మిల్ గేట్ బల్లార్ష మహారాష్ట్ర (ఎరుపు రంగు చూడిదార్) అని



తెలిపిన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాఇంచాలనే దురుద్దేశ్యంతో తక్కువ ధరకు మహారాష్ట్ర నందు గల చంద్రాపూర్ నందు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంగాయి కొనుగోలు చేసి మంచిర్యాలలో అమాయకపు యువతికి ఎక్కువ ధరకు అమ్ముతానని, అలా ఎప్పటికిలాగా గంజాయి అమ్మటానికి మంచిర్యాలకి గంజాయి తీసుకువచ్చానని తెలిపింది. అనంతరం ఆమెను మరియు అతడి వద్ద దొరికిన గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల పోలీస్ వారికి అప్పగించడం జరిగిందన్నారు.




## రైతులకు అవగాహన

దహెగాం,ప్రభాతవార్త

మండలంలోని ఒడ్డుగూడ గ్రామంలో రైతులు భాస్వరాన్ని కరిగించే బ్యాక్టిరియాపై గురువారం ఏఈఓ సుస్మిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం వాడడం వల్ల రెండున్నర ఎకరాలకు ఒక టిఏపి బస్తాను తగ్గించుకోవచ్చని ఇది సేంద్రీయ ఎరువులతో కలిపి వాడాలని ఆమె తెలిపారు. ఈ కార్యకమ్రంలో రైతులు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి

కెరమెరి,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెంది రంగు శ్రీకాంత్ కుమారుడైన అర్వీత్(4) అనే బాలుడు గురువారం రాత్రి 1 గంట ప్రాంతంలో పాముకాటుకు గురైన మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రులతో బాలుడు నిద్రిస్తున్న సమయంలో బాలుడి చేతికి పాము కాటువేయడంతో బాలుడు అరవగా తండ్రి లేసి పామును చేతితో విసిరి పారేశాడు. వెంటనే కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రీమ్స్‌కు ఆసుపత్రికి తరలిస్తుండగా జైనూర్ వద్ద తన కుమారుడు మృతిచెందినట్లు తండ్రి తెలిపాడు. ఒకానొక్క కుమారుడు మృతిచెందడంతో కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

వాంకిడి,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ, కేవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తహసీల్దార్ కార్యాలయాల్లో సుమారు 23 వేల మంది చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరి పని చేస్తున్నారని, ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించి అర్హత కలిగిన వారికి ప్రమోషన్‌లు ఇస్తామని 55 సంవత్సరాలు నిండిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వారిని మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని భారత ప్రజాతంత్రయ ఉవజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా కమిటి మరియు కుల వివక్ష వ్యతిరేక సంఘం జిల్లా కమిటిగా గురువారం వాంకిడి మండలంలో 11వ రోజు వీఆర్ఏల దిక్షలో పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొన్నారు.



# నేతన్నకు అభయం

- రైతు భీమాలాగే నేతన్నలకు భీమా - కొండంత అండగా నిలువనున్న పథకం
- మృతి చెందిన కుటుంబానికి ఐదు లక్షలు - మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరవ
- గత ఏడాది సిరిసిల్లలో సిఎం కెసిఆర్ ప్రకటన
- ఈ నెల 7 నుంచి పథకం అమలు చేస్తామన్న కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 04, ప్రభాతవార్త:** పొద్దనకా..రాత్రనకా గంటల తరబడి నిల్చుండి పని చేసే నేత కార్మికుల కుటుంబాలకు అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక పథకం అమలు చేయాలని సన్నాహలు చేస్తోంది. చేనేత, పవర్‌లూంలను దాని అనుబంధ రంగాలను నమ్ముకుని పని చేస్తోన్న వేలాది కార్మికుల కుటుంబాలు వారిపైనే ఆదారపడి బతుకుతున్నాయి. ఏ కారణం చేతనైనా సహజ మరణం అయినా...ఆత్మహత్య చేసుకుని నేత కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు అందనున్నాయి. ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవం రోజున రైతు భీమా మాదిరిగానే చేనేత భీమా పథకాన్ని ప్రారంబించనున్నట్లు మంత్రి కెటిఆర్ ప్రకటించారు. గతంలో నేత కార్మికులు సిరిసిల్లలో చేసేందుకు పనిలేక కుటుంబాలను పోషించలేని దుస్థితిలో అనేక మంది కార్మికులు బలవన్మరణాలకు పాల్పడిన ఘటనలు చాల ఉన్నాయి. ఆకలిచావులు, అనారోగ్యపు చావులు కండ్ల ముందు కనిపించేవి. చాల మంది కార్మికులు అద్దె ఇండ్లలో అరకొర సౌకార్యల మద్య కాపురం ఉంటూ జీవనం గడుపుతారు. కార్మికుడు చనిపోతే ఆ కుటుంబం మొత్తం రోడ్డుమీద పడే పరిస్థితులు ఇక్కడ ఉండేవి. ఇలాంటి ఆత్మహత్యలు.. ఆకలి చావులు..అనారోగ్యపు చావులను ప్రత్యక్షంగా అప్పటి ఎమ్మెల్యే కెటిఆర్ చూశారు. తెలంగాణ వచ్చిన తరువాత అలాంటి పరిస్థితులు ఉండకుండ ప్రభుత్వానికి సంబందించిన ఆర్డర్‌లు ఇప్పించి నేత కార్మికుల జీవన ప్రమాణాలు పెరిగేలా చేశారు. అలాగే అర్దాంతరంగా తనువు చాలించే నేత





కార్మిక కుటుంబాలకు అండగా ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతో రైతు భీమాలాగే నేతన్నలకు భీమా కల్పించాలని గత ఏడాది సిఎం కెసిఆర్ సిరిసిల్లకు వచ్చినపుడు ప్రకటించేలా చేశారు. ఏడాది ఆలస్యంగానైనా జాతీయ చేనేత దినోత్సవం సందర్బంగా ఈ పథకం అమలు చేయనున్నామని మంత్రి కెటిఆర్ ప్రకటించడంతో నేత కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. నేతన్నల భీమా పథకంలో కార్మికులకు రైతుల మాదిరిగానే ప్రభుత్వం ఎల్ఐసికి ప్రీమియం చెల్లించనుంది. 18 సంవత్సరాల నుంచి 59సంవత్సరాల వరకు ఉన్నవారికి మాత్రమే భీమా సౌకర్యం కల్పించనున్నారు. ఏ కారణం చేతనైనా కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కు ఖాతాల్లో జమ ఛ్ఛేయనున్నారు. రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబానికి సంబందించిన ఖాతాల్లో పది రోజుల్లోగా డబ్బులు జమ అవుతున్నాయి. అలాగే ఈ పథకం అమలు అయితే సిరిసిల్లలో ఉన్న నేత కార్మికుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. వస్త్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు సంబందించి వయసు అర్హతను పెంచాలని కార్మికులు కోరుతున్నారు. సిరిసిల్ల పట్టణంతో పాటు పరిసిర ప్రాంతాల్లో సుమారు 34 వేల వరకు పవర్‌లూంలున్నాయి. పవర్‌లూంలు, అనుబంద రంగాల్లో సుమారు 20 వేల మంది వరకు పని చేస్తున్నారు.

**అర్హత ఉన్న కార్మికులను పథకంలో చేర్పిస్తాం: చేనేత, జౌళి శాఖ ఎడి సాగర్**



చేనేత భీమా పథకంలో అర్హత ఉన్న కార్మికులందరిని చేర్పిస్తామని చేనేత, జౌళి శాఖ ఎడ సాగర్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో కార్మికులు ఎంత మంది ఉన్నారు..ఎంతమంది అర్హులు అనే జాబితాను రూపొందించే పనిలో ఉన్నామని తెలిపారు. 1963 సంవత్సరం తరువాత పుట్టిన వారికి మాత్రమే ఈ పథకంలో చేరడానికి అర్హులన్నారు. పవర్‌లూంలు దాని అనుబంద రంగాల్లో కార్మికులున్నారని ఆ వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. చేనేత రంగంలో చాల తక్కువ మంది ఉన్నారని వారి వివరాలు కూడ తీసుకుంటున్నట్లు తెలిపారు.

## తన కూతురి వివాహానికి రావాలని సిఎంను కలిసిన ఎమ్మెల్యే సుంకె



**చొప్పదండి ప్రబాతవార్త:** చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ దీవెన దంపతులు తమ కూతురు జాహ్నవి వివాహానికి హజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావును కుటుంబ సమేతంగా కలిసి వివాహ పత్రికను అందజేశారు. ఈనెల 21న వివాహం ఉన్నదని కుటుంబ సమేతంగా హజరు కావాలని ఎమ్మెల్యే కోరగా సిఎం సానుకులంగా స్పందించారు.

## స్వాతంత్ర్య పోరాట స్పూరితో వజ్రోత్సవాలు నిర్వహించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 04, ప్రభాతవార్త:** దేశభక్తి, స్వాతంత్ర్య పోరాట స్పూర్తితో ప్రజలందరు స్వతంత్ర బారత వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సన్నాహక సమావేవం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగులు, ఉన్నతాదికారులు, ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఊత్సాహంగా వజ్రోత్సవ కార్యక్రమంలో పాల్గొనేలా చూడలన్నారు. ప్రజల్లో అడుగడుగునా దేశభక్తి బావన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య పోరాట స్పూర్తి ప్రజలందరిలో మేలుకొలిపేలా సమున్నతంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యార్థులు మొదలుకొని ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ ఉత్సవాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర బారత వజ్రోత్సవ ద్విసప్తాహన్ని ఘనంగా నిర్వహించనున్న సందర్బంగా జిల్లాలో ఈ నెల 8 నుంచి 20 వరకు నిర్వ హించే కార్య క్రమాల ను విజయ వంతం అయ్యే లా అధికారు లు చొరవ తీసు కోవాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బి నత్యప్రసాద్, ఖిమ్యానాయక్, ఆర్‌డిఓ శ్రీనివాస రావు, అధికారు లు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి
- దేశభక్తి పెంపొందించే విధంగా స్వాతంత్ర్య వేడుకలు
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశభక్తి పెంపొందించే విధంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వజ్రోత్సవాల కమిటీ నిర్వహించిన జిల్లా స్థాయి అధికారులతో మంత్రి గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా స్వాతంత్ర్య పోరాట స్పూర్తి ప్రజలందరిలో మేలుకొలిపేలా సమున్నతంగా, అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 3,08,427 ఇళ్లపై జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహాన్ని ఘనంగా నిర్వహించనున్నదని మంత్రి వెల్లడించారు. జిల్లాలో ఈ నెల 8 నుంచి 20 వరకు నిర్వహించే కార్యక్రమాల విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమ విజయవంతానికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 9వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకాల పంపిణీని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల ఆద్వర్యంలో చేపట్టాలని సూచించారు. వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవ సమారోహాన్ని ఆగస్టు 8న ప్రారంభమవుతుందని, ఉదయం 7 గంటలకు అంబేద్కర్ స్టేడియం నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో బాగంగా ఆర్మీ, పోలీస్ బ్యాండ్‌తో రాష్ట్రీయ శాల్యూట్ జాతీయ గీతాలాపన, స్వాతంత్ర్య స్పూర్తిని రగిలించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పెద్దస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యామ్ ప్రసాద్‌లాల్, అడిషనల్ డిసిపి శ్రీనివాస్, నగరపాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్, జమ్మికుంట కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్లు రాజేశ్వర్‌రావు,



రుద్రరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, డిపివో వీరబుచ్చయ్య, డిఆర్‌డివో శ్రీలత, ఏడీ హ్యాండ్లూమ్స్, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులున్నారు.

**వజ్రోత్సవాల షెడ్యూల్...**

ఆగస్టు 08 : ప్రారంభ సమారోహం

09: ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభం

10: వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా .. గ్రామాల్లో మొక్కలు నాటడం, ఫ్రీడం పార్కుల ఏర్పాటు

11: ఫ్రీడం రన్ నిర్వహణ

12: రాఖీ దినోత్సవం సంధర్బంగా వివిధ మీడియాసంస్థల ద్వారా వజ్రోత్సవ కార్యక్రమ ప్రసారాలకు విజ్ఞప్తి

13: విధ్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో

**వజ్రోత్సవ ర్యాలీలు...**

14: సాయంత్రం.. సాంస్కృతిక సారధి కళాకారుల చేత నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, ప్రత్యేకంగా పటాకులతో వెలుగులు

15: స్వాతంత్ర్య దిన వేడుకలు, ఇంటింటా జెండా విష్కరణ

16: ఏకకాలంలో ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనాలు, ముషాయిరాల నిర్వహణ

17: రక్తదాన శిబిరాల నిర్వహణ

18: ఫ్రీడం కప్ పేరుతో క్రీడల నిర్వహణ

19: దవాఖానలు, అనాథ శరణాలయాలు, వృద్దాశ్రమాలు, జైళ్లలో పండ్లు, స్వీట్ల పంపిణీ

20: దేశభక్తి, జాతీయ స్పూర్తి చాటేలా ముగ్గుల పోటీలు

